


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 5 సంచిక: 8, పేజీలు - 08

శనివారం, జూన్ 7, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# బీఆర్‌ఎస్ అంటే 'దెయ్యాల రాజ్య సమితి'

- ఆలేరులో రూ.1500 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- యాదాద్రి పేరును యాదగిరిగుట్టగా మార్చామని వెల్లడి
- 60 కిలోల బంగారంతో యాదగిరిగుట్ట ఆలయ గోపురం నిర్మాణం
- మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం.. అడ్డుకుంటే ఊరుకోం అని హెచ్చరిక
- పార్టీలో దెయ్యాలు చేరారని ఆ పార్టీ నాయకురాలే చెప్పారన్న ముఖ్యమంత్రి

**యాదాద్రి పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. యాదగిరిగుట్ట పేరు మార్పును పునరుద్ధరించామని తెలిపారు. మూసీ ప్రక్షాళన తమ లక్ష్యమని స్పష్టం చేశారు. నల్లగొండ జిల్లాలో ప్రాజెక్టుల పూర్తిపై బీఆర్‌ఎస్‌ను ప్రశ్నించారు. ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని, అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. ఆలేరు నియోజకవర్గంలో రూ.1500 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రారంభించామన్నారు. ఇక్కడే పలువురికి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు.**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** నన్ను జైలుకు పంపిన వారిని గద్దె దించుతానని శపథం చేశానని, ఆ విధంగా తన జీవిత లక్ష్యాన్ని నెరవేర్చుకున్నానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆలేరు బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, "నాకు ఇతర కోరికలేమీ లేవు. నన్ను జైలుకు పంపిన వ్యక్తిని పదవి నుంచి తొలగించాలనుకున్నాను. పట్టుదలతో వారిని గద్దె దించడమే కాకుండా, ఆ కుర్చీలో కూడా కూర్చున్నాను. నా జీవిత లక్ష్యాన్ని నెరవేర్చుకున్నాను. ఇకపై మీ (ప్రజలు) లక్ష్యాలను నెరవేర్చడానికే ఒక సోదరుడిగా కష్టపడతాను. నన్ను జైల్లో పెట్టిన వ్యక్తిని పడగొడతానని జైలు నుంచి బయటకు వచ్చిన రోజే తొడగొట్టి చెప్పాను" అని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు నియోజకవర్గంలో పర్యటించి, సుమారు రూ.1500 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని తెలిపారు. అదే సమయంలో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి గురించి మాట్లాడుతూ, "యాదాద్రిని తిరిగి యాదగిరిగుట్టగా మార్చాం. కొండపై భక్తులు స్వేచ్ఛగా నిద్రించేలా, ఆటోలు యథావిధిగా నడిచేలా చర్యలు తీసుకుంటాం. యాదగిరిగుట్ట ఆలయ గోపురం నిర్మాణానికి 60 కిలోల బంగారం కేటాయించాలని నిర్ణయించాం. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తరహాలో తెలంగాణలో యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ (వైటీడీఏ) ఏర్పాటు చేశాం. యాదగిరిగుట్టలోని విద్యాసంస్థలను విశ్వవిద్యాలయ స్థాయికి అభివృద్ధి చేస్తాం" అని ముఖ్యమంత్రి వివరించారు.



2లో..



## ఢిల్లీ సీఎం రేఖా గుప్తాకు హత్య బెదిరింపు

భద్రతను కట్టుదిట్టం చేసిన పోలీసులు

2లో..



భారత్‌లో మళ్లీ

## కరోనా వ్యాప్తి

- 5,300 దాటిన యాక్టివ్ కేసులు

2లో..



## సింధూ జలాల కోసం పాకిస్థాన్ ఉక్కిరిబిక్కిరి

- భారత్‌కు వరుస లేఖలు

2లో..



## ఛత్తీస్‌గఢ్‌లో కాల్పుల మోత

- జైలు జీవితంపై

## కవిత కామెంట్స్

2లో..

## చీనాబ్ రైల్వే వంతెన ప్రారంభం

- ఇంజనీరింగ్ అద్భుతాన్ని ఆవిష్కరించిన మోదీ

**శ్రీనగర్ (ప్రశ్న న్యూస్)** 132 ఏళ్ల నాటి కశ్మీర్ రాజు కల సాకారం అయింది. ముఖ్యంగా ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి అయిన చీనాబ్ వంతెనను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. రూ.43,800 కోట్లతో నిర్మించిన ఈ వంతెనపై వందేభారత్ రైలు చికుబుకు మంటూ పరుగులు పెట్టింది. ప్రధాని నరేంద్ర మోదీయే దగ్గరుండి మరీ కాత్రా నుంచి కాశ్మీర్ వరకు వెళ్తున్న వందే భారత్ రైలుకు జెండా ఊపి అందుబాటులోకి తీసుకు వచ్చారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట తెగ వైరల్ అవుతుండగా అంతా ఆసక్తిగా వాటిని చూస్తున్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత తొలిసారి ప్రధాని మోదీ జమ్ము కశ్మీర్ వెళ్లారు. ముందుగా ఉధంపూర్‌లోని ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో దిగిన ఈయన వంతెన ప్రారంభానికి ముందే దాన్ని పరిశీలించారు.



2లో..



## ఏపీ విద్యుత్ సంస్కరణలు దేశానికే ఆదర్శం

- విశాఖను ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దడంపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ఏపీ ఇంధన పరివర్తన ప్రణాళికపై నీతి ఆయోగ్, ఐఎస్ఈజీ ఫౌండేషన్‌తో ప్రభుత్వ ఒప్పందం
- ప్రజలే విద్యుత్ ఉత్పత్తిదారులు-వినియోగదారులుగా నూతన విధానాలు
- 2029 నాటికి 78.50 గిగావాట్ల సౌర విద్యుత్, 35 గిగావాట్ల పవన విద్యుత్ లక్ష్యం
- క్లీన్ ఎనర్జీ రంగంలో రాష్ట్రానికి రూ.5.78 లక్షల కోట్ల పెట్టుబడులు
- పంప్డ్ స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ ఎనర్జీ ఉత్పత్తికి ప్రాధాన్యత

2లో..

## హైదరాబాద్ నాలాలపై కొరడా

- హైడ్రా కమిషనర్ రంగనాథ్ 'స్పెషల్ ఆపరేషన్'

2లో..



కేటీఆర్‌కు సుప్రీంకోర్టు

## నోటీసులు

- నాలుగు వారాల్లో సమాధానం చెప్పాలని కేటీఆర్‌కు ఆదేశం



హైదరాబాద్ / న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కవిత వివాదంతో బీఆర్‌ఎస్ కలకలం కొన సాగుతోంది. కాంగ్రెస్ లో మంత్రివర్గ విస్తరణతో పాటుగా టీపీసీసీ పదవుల వ్యవహారం రోజులకో మలుపు తిరుగుతోంది. స్థానిక సంస్థల

2లో..

## కమిషన్ వద్ద కాళేశ్వరం

# గుట్టు విప్పిన ఈటల

- ప్రాజెక్టు సమాచారమంతా కేసీఆర్, హరీశ్‌రావు వద్దేనని వెల్లడి
- ఆర్థిక శాఖ పాత్ర చాలా తక్కువని స్పష్టం చేసిన ఈటల
- ప్రాజెక్టు వ్యయం రూ.63 వేల కోట్ల నుంచి రూ.82 వేల కోట్లకు పెరిగిందని వెల్లడి
- కాళేశ్వరం అంశాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవద్దని హితవు
- ప్రాజెక్టు నష్టాలకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్‌ఎస్ హయాంలో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన, ప్రస్తుత బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌ను శుక్రవారం కాళేశ్వరం జ్యుడీషియల్ కమిషన్ విచారించింది. విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి సమాచారం నాటి ముఖ్యమంత్రి కేసీఆర్, నాటి నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్ రావు వద్దే ఉండేదని, ఆర్థిక శాఖకు ఇందులో పెద్దగా పాత్ర లేదని స్పష్టం

2లో..



ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టును

## ఒప్పుకునేది లేదు

- ఎంతవరకైనా పోరాడుతామన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని, ఈ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు అంతర్రాష్ట్ర జలవివాదాల పరిష్కార

2లో..

## ఇకపై ఏటా డీఎస్సీ నిర్వహిస్తాం

- నూరు శాతం అక్షరాస్యతే లక్ష్యంగా 'అక్షర ఆంధ్ర' కార్యక్రమం
- నైపుణ్యం యాప్ ద్వారా యువతకు శిక్షణ, ఉద్యోగావకాశాలు
- విశ్వవిద్యాలయాలకు ఏకీకృత చట్టం, వీసీల నియామకాల వేగవంతం
- త్వరలో 125 ఆటిజం సెంటర్ల ఏర్పాటుకు చర్యలు

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో డీఎస్సీ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఆంధ్రప్రదేశ్ విద్యారంగంలో సమూల మార్పులకు నాంది పలుకుతూ, రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా 16,347 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీ చేపట్టడం



2లో..

మీనాక్షి నటరాజన్‌తో

## రేవంత్ కీలక చర్చలు

- ప్రస్తుత రాజకీయాలు, కేబినెట్ విస్తరణపై ప్రధానంగా చర్చ?
- పీసీసీ కమిటీల ఏర్పాటు అంశం కూడా ప్రస్తావన

2లో..



బనకచర్ల ప్రాజెక్టుకు

## త్వరలో టెండర్లు

- జలవనరుల శాఖపై సమీక్షలో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

**అమరావతి (ప్రశ్న న్యూస్)** సచివాలయంలో జలవనరుల శాఖ అధికారులతో ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి అటవీ-పర్యావరణ అనుమతులు, డీపీఆర్ ఆమోదం తదితరాలు అన్నీ అనుకున్న సమయానికల్లా జరగాలని, భూసేకరణకు కూడా సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి



2లో..

ప్రజాప్రశ్న
హైదరాబాద్, శనివారం 7, జూన్ 2025

# ఢిల్లీ సీఎం రేఖా గుప్తాకు హత్య బెదిరింపు

## - భద్రతను కట్టుదిట్టం చేసిన పోలీసులు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాను చంపేస్తామంటూ బెదిరింపులు వచ్చాయి. దాంతో, అధికారులు అప్రమత్తమయ్యారు. ఆమె భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. పొరుగున ఉన్న ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్ నగర పోలీసు కంట్రోల్ రూమ్‌కు (పీసీఆర్) గురువారం రాత్రి ఓ ఆగంతకుడు ఫోన్ చేసి ఈ బెదిరింపులకు పాల్పడినట్లు ఓ అధికారి వెల్లడించారు. ఘజియాబాద్ నగర డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (సిటీ) తెలిపిన వివరాల ప్రకారం, గురువారం రాత్రి 11 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తి పీసీఆర్‌కు ఫోన్ చేసి, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాను చంపుతామని బెదిరించాడు. ఆ తర్వాత వెంటనే తన మొబైల్ ఫోన్‌ను స్విచ్ ఆఫ్ చేశాడు. ఈ ఘటనపై తక్షణమే స్పందించిన ఘజియాబాద్ పోలీసులు, తమ అంతర్రాష్ట్ర సమన్వయ విభాగం ద్వారా ఢిల్లీ పోలీసులకు సమాచారం అందించారు. బెదిరింపు కాల్ వచ్చిన ఫోన్ నంబరుకు చెందిన సిమ్ కార్డు యజమానిని టెలికాం సంస్థ సహకారంతో గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. అయితే, గురువారం రాత్రి 11 గంటల నుంచి ఆ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉండటంతో, నిందితుడిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ బెదిరింపు నేపథ్యంలో ముఖ్యమంత్రి రేఖా గుప్తా భద్రతా వలయాన్ని పటిష్ఠం చేయడంతో, ఆమె బహిరంగ కార్యక్రమాలు, ప్రజలతో సమావేశాలపై ఈ ప్రభావం చూపే అవకాశం ఉందని తెలుస్తోంది. ఢిల్లీ ముఖ్యమంత్రులపై ఇలాంటి బెదిరింపులు, దాడులు జరగడం కొత్తేమీ కాదు. గతంలో కూడా పలుమార్లు ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. 2019లో, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై ఓ ఆటోరిక్షా డ్రైవర్ చెంపదెబ్బ కొట్టారు. ఎన్నికల హామీలు నెరవేర్చలేదనే కోపంతో ఆ వ్యక్తి ఈ దాడికి పాల్పడ్డాడు. అంతకుముందు, 2016లో ఢిల్లీలోని ఛత్రసాల్ స్టేడియంలో జరిగిన ఓ అధికారిక కార్యక్రమంలో కేజ్రీవాల్‌పై కొందరు నల్ల సిరా చల్లారు. నగరంలో సీఎన్‌జీ వాహనాలకు స్టిక్కర్లు జారీ చేయడంలో కుంభకోణం జరిగిందని ఆరోపిస్తూ పంజాబ్‌కు చెందిన ఓ సంస్థకు చెందిన మహిళ ఈ దాడి చేసింది. అప్పుడు కేజ్రీవాల్ తన ప్రభుత్వం అమలు చేసిన "సరి-బేసి" వాహన నియంత్రణ విధానం విజయంపై బహిరంగ సభలో ప్రసంగిస్తున్నారు. ఇక, 2025 ఫిబ్రవరిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో కూడా కేజ్రీవాల్ భద్రతకు సంబంధించి ఓ ఆందోళనకర ఘటన జరిగింది. ఢిల్లీలోని మాల్వియా నగర్ కాలనీలోని సావిత్రి నగర్ ప్రాంతంలో ఆయన పాదయాత్ర చేస్తున్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఆయనపై ఓ ద్రవ పదార్థాన్ని విసిరారు. ప్రస్తుత బెదిరింపు ఘటనపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో కాల్పుల మోత

## - మరో మావోయిస్టు అగ్రనేత మృతి

ఛత్తీస్‌గఢ్(ప్రశ్న న్యూస్) గత కొన్ని రోజులుగా మావోయిస్టులకు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇటీవల కాలంలో జరిగిన ఎన్ కౌంటర్లలో మావోయిస్టు అగ్రనేతలు మృతి చెందడం తెలిసిందే. తాజాగా మరో మావోయిస్టు అగ్రనేత హతమయ్యారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా అటవీ ప్రాంతంలో శుక్రవారం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య తీవ్రస్థాయిలో ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో మావోయిస్టు పార్టీకి చెందిన కీలక నేత, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు మైలారపు ఆదెల్లు అలియాస్ భాస్కర్ (45) మృతి చెందినట్లు అధికారులు ధృవీకరించారు. మృతుడు భాస్కర్ స్వస్థలం తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లా, బోథ్ మండలం పరిధిలోని పొచరా గ్రామంగా గుర్తించారు.వివరాల్లోకి వెళితే, బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ సమీపంలోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న పక్కా సమాచారంతో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్), కోబ్రా (కమెండో బెటాలియన్ ఫర్ రెజల్యూట్ యాక్షన్) దళాలు సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలకు తారసపడిన మావోయిస్టులు కాల్పులకు దిగారు. అప్రమత్తమైన భద్రతా దళాలు ఎదురుకాల్పులు జరపడంతో ఇరువర్గాల మధ్య కొంతసేపు భీకర పోరు నడిచింది. కాల్పులు ముగిసిన అనంతరం ఘటనా స్థలంలో భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపట్టగా, ఒక మావోయిస్టు మృతదేహాన్ని గుర్తించారు. మృతుడిని తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు మైలారపు ఆదెల్లు అలియాస్ భాస్కర్‌గా నిర్ధారించారు. భాస్కర్ తలపై రూ.25 లక్షల రివార్డు ఉందని అధికారులు వెల్లడించారు. ఘటనా స్థలం నుంచి ఒక ఏకే-47 రైఫిల్‌ను కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఆపరేషన్‌తో మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లయింది. ఆ ప్రాంతంలో ఇంకా మావోయిస్టులు ఉండే అవకాశం ఉండటంతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు వివరించారు.

# భారత్‌లో మళ్లీ కరోనా వ్యాప్తి

## - 5,300 దాటిన యాక్టివ్ కేసులు

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి ఆందోళనకరంగా మారుతోంది. కొంతకాలంగా తగ్గుముఖం పట్టిన మహమ్మారి, తిరిగి విజృంభిస్తుండటంతో ప్రజల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య ఐదు వేల మార్కును దాటింది. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ శుక్రవారం ఉదయం 8 గంటలకు విడుదల చేసిన తాజా సమాచారం ప్రకారం పలు కీలక వివరాలు వెల్లడయ్యాయి. గడిచిన 24 గంటల వ్యవధిలో దేశవ్యాప్తంగా 498 కొత్త కరోనా కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. నలుగురు వ్యక్తులు ఈ వైరస్ కారణంగా ప్రాణాలు కోల్పోయారు. దీంతో, దేశంలో ఇప్పటివరకు కొవిడ్ కారణంగా మరణించిన వారి మొత్తం సంఖ్య 55కు చేరింది. ప్రస్తుతం దేశంలో క్రియాశీల కేసుల సంఖ్య 5,364గా ఉన్నట్లు అధికారులు ధృవీకరించారు. కొత్తగా నమోదైన మరణాల్లో రెండు కేరళలో, పంజాబ్ మరియు కర్ణాటక రాష్ట్రాల్లో ఒక్కొక్కరు చొప్పున మరణించినట్లు ఆరోగ్య శాఖ నివేదిక పేర్కొంది. క్రియాశీల కేసుల విషయానికొస్తే, కేరళలో అత్యధికంగా 1,679 యాక్టివ్ కేసులు ఉన్నాయి. కేరళ తర్వాత గుజరాత్, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ రాష్ట్రాలు అధిక సంఖ్యలో యాక్టివ్ కేసులతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయని అధికారులు వెల్లడించారు.

## సింధూ జలాల కోసం

# పాకిస్థాన్ ఉక్కిరిబిక్కిరి

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** సింధూ నదీ జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడంతో పాకిస్థాన్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని కోరుతూ పాకిస్థాన్ ఇప్పటివరకు నాలుగు సార్లు భారత్‌కు లేఖలు రాసింది. మే నెల ఆరంభంలో ఒక లేఖ పంపగా, 'ఆపరేషన్ సిందూర్' అనంతరం మరో మూడు లేఖలు పంపినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ఈ లేఖలు పాకిస్థాన్ జలవనరుల శాఖ నుంచి భారత జలశక్తి మంత్రిత్వ శాఖకు అందినట్లు సమాచారం. సింధూ నదీ జలాలను నిలిపివేస్తే తమ దేశంలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు తలెత్తుతాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని పాకిస్థాన్ తన లేఖల్లో ఆందోళన వ్యక్తం చేసింది. ఈ అంశంపై చర్చలు జరిపేందుకు పాకిస్థాన్ సిద్ధంగా ఉందని ఆ లేఖల సారాంశంగా తెలుస్తోంది. భారత జలశక్తి మంత్రిత్వ శాఖ ఈ లేఖలను ప్రోటోకాల్ ప్రకారం విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు పంపినట్లు సమాచారం. అయితే, "రక్తం, నీరు రెండూ కలిసి ప్రవహించలేవు" అని ప్రధాని నరేంద్ర మోదీ పలు సందర్భాల్లో స్పష్టం చేసిన విషయం తెలిసిందే. పాకిస్థాన్‌తో చర్చలు జరిగితే కేవలం ఉగ్రవాదం, పీఓకే అంశాలపైనే ఉంటాయని భారత్ తేల్చిచెప్పింది.
సింధూ నది, దాని ఉపనదుల జలాల పంపిణీ కోసం 1960లో ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్ మధ్య ఈ ఒప్పందం కుదిరింది. అప్పటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, పాకిస్థాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం, సింధూ నదికి తూర్పున ప్రవహించే రావి, బియాస్, సట్లెజ్ నదులపై భారత్‌కు పూర్తి హక్కులు లభించాయి. అదే సమయంలో, సింధూ నదితో పాటు పశ్చిమ ఉపనదులైన జీలం, చీనాబ్ నదులపై పాకిస్థాన్‌కు హక్కులు దక్కాయి.

# బనకచర్ల ప్రాజెక్టుకు త్వరలో టెండరు

అధికారులకు సూచించారు. హైబ్రిడ్ యాన్యుటీ విధానంలో పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టును చేపట్టాలని చెప్పారు. అలాగే, టెండర్లకు సంబంధించిన రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీతో డ్రాఫ్ట్ డాక్యుమెంట్ రూపొందించడం, సాంకేతిక నిపుణుల పర్యవేక్షణ అనంతరం టెండర్లు పిలవడం ఈ నెలాఖరు కల్లా పూర్తి కావాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. జలహారతి కార్పొరేషన్ కింద పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు నిర్మాణం చేపడుతుండగా, దీనికోసం స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) ఇప్పటికే ఏర్పాటు చేశారు. ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన నిధుల సమీకరణ కోసం కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రం ప్రతిపాదనలు పంపించింది. మొత్తం ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే రూ.81,900 కోట్ల వ్యయంలో 50 శాతం అంటే రూ.40,950 ఈపీసీ రుణాగా పొందాలని నిర్ణయించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ గ్రాంట్‌గా 20 శాతం నిధులు రూ.16,380 కోట్లు సమకూర్చుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వ ఈక్విటీగా 10 శాతం నిధులు రూ.8,190 కోట్లు, హ్యామ్ విధానంలో మరో 20 శాతం నిధులు రూ.16,380 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఓవైపు, బనకచర్ల ప్రాజెక్టును అంగీకరించేది లేదని తెలంగాణ ప్రభుత్వం తెగేసి చెబుతున్న నేపథ్యంలో ఏపీ సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# బీఆర్ఎస్ అంటే 'దెయ్యాల రాజ్య సమితి'

"ఎవరు అడ్డుపడినా మూసీ నదిని ప్రక్షాళన చేసి తీరుతాం. నల్గొండ రైతులను ఆదుకుంటాం. గోదావరి జలాలతో మూసీ నదిని నింపుతాం. దేశంలో సబర్మతి, గంగా నదులను ప్రక్షాళన చేయగలిగినప్పుడు, మూసీ నదిని ఎందుకు శుద్ధి చేయకూడదు?" అని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం బెంగళూరు, చెన్నై, ఢిల్లీ నగరాలతో పోటీ పడదని, టోక్యో, న్యూయార్క్ నగరాలతోనే పోటీ పడి అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి తీవ్రంగా విరుచుకుపడ్డారు. "బంగారు తెలంగాణ ముసుగులో పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకున్నవారా నన్ను ప్రశ్నించేది? వాసాలమర్రి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని చెప్పి అక్కడి ఇళ్లన్నీ కూలగొట్టారు. ఆ తర్వాత కేసీఆర్ ఆ గ్రామాన్ని ఏమాత్రం పట్టించుకోలేదు. పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చారు. రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాలా తీయించారు. విద్యార్థులు, రైతులు, ఉద్యమకారులను పొట్టన పెట్టుకున్నారు" అని ఆయన ఆరోపించారు. ప్రజలను తప్పుదోవ పట్టించి ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "రాష్ట్ర బడ్జెట్ రూ.20 లక్షల కోట్లు ఉంటే, కేవలం రూ.2 వేల కోట్లతో పూర్తి చేయాల్సిన ఎస్సెల్బీసీ ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేకపోయారు. పదేళ్లలో ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదు. యాదగిరిగుట్టలో అపచారాలకు పాల్పడినందుకే బీఆర్ఎస్ పరిస్థితి ఇలా తయారైంది. మీరు చేసిన పాపాల వల్లే ఈ దుస్థితి వచ్చింది" అని సీఎం అన్నారు. "తమ పార్టీలో దెయ్యాలు చేరాయని ఆ పార్టీ నాయకురాలే స్వయంగా చెప్పారు. ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక దెయ్యాల నేత ఫాంహౌస్‌లో నిద్రపోతున్నారు. బీఆర్ఎస్ కాదు అది డీఆర్ఎస్ అంటే దెయ్యాల రాజ్య సమితి. ఈ కొరివి దెయ్యాలను తరిమికొట్టే బాధ్యత నేను తీసుకుంటాను. ఇందుకు పార్టీ కార్యకర్తల పూర్తి సహకారం కావాలి" అని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

# చీనాబ్ రైల్వే వంతెన ప్రారంభం

అలాగే జమ్ము కశ్మీర్ మఉఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్‌తో కలిసి అనేక విషయాల గురించి చర్చించారు. ఆపై ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన చీనాబ్ వంతెనను ప్రారంభించారు. కాత్రా నుంచి కాశ్మీర్‌కు వళ్తున్న వందేభారత్ రైలుకు జెండా ఊపారు. అత్యంత దుర్లభమైన శివాలిక్, పీర్ పంజాల్ పర్వత శ్రేణులను కలుపుతూ కశ్మీర్ లోయకు రైలును నడపాలన్న బ్రిటీష్ కాలం నాటి కళ సాకారం అయింది. ఇది మాత్రమే కాకుండా ప్రధాని మోదీ కట్‌ఢాలో రూ.46 వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను ఆవిష్కరించారు. అలాగే దేశంలోనే మొట్ట మొదటి సారిగా తీగలతో అనుసంధానించిన అంజీ రైల్వే వంతెనను ప్రారంభించారు. ఈ సందర్భంగానే ప్రధాని మోదీ మాట్లాడుతూ చీనాబ్ కేవలం ఓ రైలు మార్గం కాదని ఇది దేశ సమగ్రతకు ప్రతీక అని అన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో శాంతి, అభివృద్ధిని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. అలాగే పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్ గురించి కూడా ఆయన ప్రస్తావించారు. ఉగ్రవాదంపై పోరాటం, జాతీయ భద్రతపై ఆయన కఠినంగా స్పందించారు. ప్రాంతంలో శాశ్వత శాంతిని సాధించేందుకు అభివృద్ధే ఉత్తమ మార్గమని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

### చీనాబ్ వంతెన ప్రత్యేకతలు..!

రైలుమార్గం ద్వారా కాశ్మీర్‌ను భారత్‌లోని మిగతా ప్రాంతాలతో అనుసంధానించేందుకు చేపట్టిన ప్రాజెక్టుల్లో భాగమే ఈ చీనాబ్ వంతెన. అయితే నదీ గర్భం నుంచి 359 మీటర్ల ఎత్తులో దీన్ని నిర్మించారు. దీని పొడవు 1315 మీటర్లు. అలాగే 1,178 అడుగుల ఎత్తుతో ఈ చీనాబ్ ఆర్చ్ బ్రిడ్జ్ ప్రపంచంలోనే అద్భుతమైన ఇంజినీరింగ్ ఘనతగా నిలిచింది. ఈ వంతెన ప్రారంభంతో కాశ్మీర్‌ను దేశ ప్రధాన రైల్వే వ్యవస్థతో అనుసంధానించే వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు మార్గం సుగమమైంది. కాత్రా నుంచి కాశ్మీర్ వరకు ప్రయాణించే ఈ హైస్పీడ్ రైలు, పర్యాటకులకు, స్థానికులకు సమయాన్ని, ప్రయాణ ఖర్చును ఆదా చేస్తుంది. అంతేకాక, ఇది వ్యాపారాన్ని, ఆర్థిక కార్యకలాపాలను పురోగతిపథంలో నడిపించనుంది.

# ఏపీ విద్యుత్ సంస్కరణలు దేశానికే ఆదర్శం

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్‌ను ఇంధన స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దడంతో పాటు, విశాఖపట్నంను ఒక ప్రముఖ ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో నీతి ఆయోగ్ ప్రతినిధులు, ఉన్నతాధికారులతో కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఇంధన పరివర్తన ప్రణాళికపై (స్టేట్ ఎనర్జీ ట్రాన్సిషన్ రోడ్ మ్యాప్) ప్రభుత్వం, నీతి ఆయోగ్, మరియు ఐఎస్ఈజీ ఫౌండేషన్ మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది.

### విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం

సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యుత్ రంగంలో గతంలో చేపట్టిన సంస్కరణలను గుర్తుచేశారు. ఏపీ విద్యుత్ సంస్కరణలు దేశానికే ఆదర్శమని అన్నారు. "1998లోనే దేశంలో తొలిసారిగా విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చాం. 2014లో పునరుత్పాదక ఇంధనానికి ప్రాధాన్యత ఇచ్చాం, అదే ఇప్పుడు అత్యంత చవకైన విద్యుత్ ఉత్పత్తికి మార్గం సుగమం చేసింది. సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన నేపథ్యంలో, దానిని విద్యుత్ రంగంలో వినియోగించుకుని అద్భుతాలు సాధించాం," అని ఆయన అన్నారు. ప్రజలే విద్యుత్ ఉత్పత్తిదారులుగా, వినియోగదారులుగా మారేలా నూతన విధానాలను అమలు చేస్తున్నామని, దీనివల్ల విద్యుత్ సరఫరా నష్టాలుండవని ముఖ్యమంత్రి వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరిగితే రవాణా ఖర్చులు కూడా గణనీయంగా తగ్గుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. సౌర, పవన విద్యుత్‌తో పాటు పంప్డ్ ఎనర్జీ, బ్యాటరీ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఇందుకు అవసరమైన వనరులు రాష్ట్రంలో పుష్కలంగా ఉన్నాయని చంద్రబాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఆశయాలు నెరవేర్చడంలో నీతి ఆయోగ్ సహకారం కూడా అవసరమని ఆయన కోరారు.

### పెరుగుతున్న డిమాండ్, పెరుగుతున్న ఉత్పత్తి సామర్థ్యం

ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 27.3 గిగావాట్లుగా ఉంది. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ 2019లో 55.6 బిలియన్ యూనిట్లు ఉండగా, 2025 నాటికి ఇది 69.7 బిలియన్ యూనిట్లకు చేరింది. ఇందులో పారిశ్రామిక రంగానికి 4.8 శాతం, గృహ వినియోగానికి 5.1 శాతం మేర డిమాండ్ పెరిగింది. రాబోయే సంవత్సరాల్లో ఈ డిమాండ్ మరింత పెరగనుంది. వచ్చే ఏడాదికి రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ 88.6 బిలియన్ యూనిట్లకు, 2035 నాటికి 163.9 బిలియన్ యూనిట్లకు చేరుకుంటుందని అంచనా.

### క్లీన్ ఎనర్జీ లక్ష్యాలు - భారీ పెట్టుబడులు

ఈ పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ కింద ప్రభుత్వం భారీ లక్ష్యాలను నిర్దేశించుకుంది. 2029 నాటికి 78.50 గిగావాట్ల సౌర విద్యుత్, 35 గిగావాట్ల పవన విద్యుత్, 22 గిగావాట్ల పంప్డ్ స్టోరేజ్, 1.50 ఎంఎంపీటీఏ (మిలియన్ మెట్రిక్ టన్నుల పర్ యానం) గ్రీన్ హైడ్రోజన్, 25 గిగావాట్ల బ్యాటరీ స్టోరేజ్, 1,500 కేఎల్‌పీడీ (కిలో లీటర్ల పర్ డే) ఇథనాల్, 5,000 ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు, మరియు 10,000 టీపీడీ (టన్నుల పర్ డే) బయో సీఎన్జీ-సీబీజీ ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నారు. క్లీన్ ఎనర్జీ రంగంలో రాష్ట్రానికి ఇప్పటివరకు రూ.5.78 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించగలిగామని, దీని ద్వారా 57.7 గిగావాట్ల అదనపు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రమణ్యం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఐఎస్ఈజీ ఫౌండేషన్ ప్రతినిధులు, ఇంధన శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. విశాఖపట్నంను ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేసే ప్రణాళికలు, ఇంధన రంగంలో స్వావలంబన సాధించడం ద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఈ నిర్ణయాలు దోహదపడతాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

# హైదరాబాద్ నాలాలపై కొరడా

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ నగరంలో నాలాల సమస్యపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. నాలాలపై జరుగుతున్న ఆక్రమణలను అరికట్టేందుకు, ఇప్పటికే ఉన్న వాటిని తొలగించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టనున్నట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. ఈ మేరకు నగరంలోని నాలాలపై ఒక ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమాన్ని మరింత ముమ్మరం చేయనున్నట్లు తెలిపారు. రాబోయే నాలుగు నెలల పాటు నాలాల అంశంపైనే పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరించనున్నట్లు కమిషనర్ రంగనాథ్ వివరించారు.

ముఖ్యంగా నగరంలో వరద నీరు తరచుగా నిలిచిపోయే ప్రాంతాలను గుర్తించి, వాటిపై ప్రత్యేకంగా అధ్యయనం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ అధ్యయనం ద్వారా సమస్య మూలాలను కనుగొని, శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు.నాలాలు, ఇతర నీటి వనరులను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని రంగనాథ్ హెచ్చరించారు. ముఖ్యంగా నాలాలపై అక్రమంగా నిర్మించిన వాణిజ్య భవనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, వాటిని తక్షణమే తొలగిస్తామని ఆయన తేల్చి చెప్పారు. అయితే, పేదలు నివాసం ఉంటున్న నిర్మాణాల విషయాన్ని మానవతా దృక్పథంతో పరిశీలించి, ఆ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే ఈ దిశగా చర్యలు ప్రారంభమయ్యాయని, దానికి ఉదాహరణగా రసూల్‌పురా నాలాపై ఉన్న అక్రమ నిర్మాణాలను పూర్తిగా తొలగించినట్లు కమిషనర్ రంగనాథ్ గుర్తు చేశారు. నగరంలో నాలాల వ్యవస్థను పరిరక్షించి, వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా తమ ప్రణాళికలు కొనసాగుతాయని ఆయన దృఢంగా చెప్పారు.

కేటీఆర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు

ఎన్నికల దిశగా సీఎం రేవంత్ కసరత్తు చేస్తున్నారు. కవిత వివాదం వేళ కేటీఆర్ విదేశాల్లో ఉన్నారు. ఇదే సమయంలో మరో ఆసక్తి కర పరిణామం చోటు చేసుకుంది. కేటీఆర్‌కు సుప్రీం నోటీసులు జారీ చేసింది. ఈ వ్యవహారం ఇప్పుడు రాజకీయంగా చర్చ కు కారణమవుతోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ చేసిన 25 వేల కోట్ల అవినీతి ఆరోపణల కేసులో సుప్రీం ఈ నోటీసులు ఇచ్చింది. కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంలో విచారణ జరిగింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మతో కూడిన ధర్మా సనం పిటీషన్‌ను విచారించింది. కాంగ్రెస్ ప్రభుత్వం 25 వేల కోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడిందంటూ కేటీఆర్ ఆరోపణలు చేశారు. మూసీ ప్రక్షాళన పేరుతో కుంభకోణం చేశారంటూ గతంలో మాజీ మంత్రి ఆరోపణలు గుప్పించారు. దీని పైన కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ చేసిన ఆరోపణలపై ఆ పార్టీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేసారు. ఇదే అంశం పై గతంలో ఉట్నూరు పోలీస్‌స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణమ్మ ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నేత ఫిర్యాదుతో కేటీఆర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. తనపై నమోదైన కేసును కొట్టివేయాలని గతంలోనే కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు విన్న హైకోర్టు కేటీఆర్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టి వేస్తూ తీర్పు ఇచ్చింది. అయితే హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుగుణమ్మ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం విచారణ జరుగగా పిటీషన్‌పై సమాధానం చెప్పాలంటూ కేటీఆర్‌కు సుప్రీం ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. ఇప్పుడు వీటి పైన కేటీఆర్ ఎలా స్పందిస్తారనేది ఆసక్తికరంగా మారుతోంది.

కమిషన్ వద్ద కాళేశ్వరం గుట్టు విప్పిన ఈటల

చేశారు. "కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో నా పాత్ర ఏమీ లేదు" అని ఈటల రాజేందర్ తేల్చిచెప్పారు. ప్రాజెక్టు రీడిజైనింగ్ కోసం కేసీఆర్ కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేశారని, దానికి అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్ రావు ఛైర్మన్‌గా వ్యవహరించారని గుర్తుచేశారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకునే మేడిగడ్డ వద్ద ఆనకట్ట నిర్మాణం చేపట్టారని, అయితే ఆనకట్టల నిర్మాణం అనేది పూర్తిగా సాంకేతిక నిపుణులకు సంబంధించిన అంశమని, దానిపై రాజకీయ నాయకులకు అవగాహన ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు.
ప్రాజెక్టు వ్యయం గురించి ప్రస్తావిస్తూ, "మొదట కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.63 వేల కోట్లతో ప్రతిపాదన చేశారు. తర్వాత అనేక కారణాలతో ప్రాజెక్టు వ్యయం రూ.82 వేల కోట్లకు పెరిగింది" అని ఈటల వివరించారు. కమిషన్ తనను ఆర్థికపరమైన అంశాలపై ప్రశ్నలు అడిగిందని, కాళేశ్వరం కార్పొరేషన్ రుణాలపై ఆర్థిక శాఖ ప్రమేయం ఉందా అని ప్రశ్నించిందని తెలిపారు. దీనికి ఆర్థిక శాఖకు ఏమాత్రం సంబంధం లేదని, ఇది పూర్తిగా ఇరిగేషన్ శాఖకు సంబంధించిన విషయమని తాను కమిషన్‌కు స్పష్టం చేసినట్లు చెప్పారు. "నా కణతపై తుపాకీ పెట్టినా సరే.. నిజమే మాట్లాడతా. తప్పుఒప్పులు ఎవరివో తెలంగాణ ప్రజలు తేలుస్తారు" అని ఈటల అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరంపై అన్ని రిపోర్టులు బయటపెట్టాలని, ఈ అంశాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవద్దని హితవు పలికారు. ప్రాజెక్టు నష్టాలకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని, వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. "ఈ ప్రాజెక్టు తన మానస పుత్రిక అని కేసీఆర్ వందల సార్లు చెప్పారు. ఏ పార్టీలో ఉన్నా, ఏ పదవిలో ఉన్నా నైతిక విలువలు పాటించా" అని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టును ఒప్పుకునేది లేదు

నిబంధనలకు, జీఆర్ఎంబీ, సీడబ్ల్యూసీ మార్గదర్శకాలకు, అపెక్స్ కౌన్సిల్ ఆదేశాలకు పూర్తిగా విరుద్ధంగా ఉందని ఆయన తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేశారు. ఈ అంశంపై తమ అభ్యంతరాలను వివరిస్తూ కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి.ఆర్. పాటిల్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లకు ఇప్పటికే లేఖలు రాశామని మంత్రి తెలిపారు. కేంద్ర మంత్రి సి.ఆర్. పాటిల్‌తో జరిపిన సంప్రదింపుల గురించి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరిస్తూ, "ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి ప్రతిపాదనలు తమ వద్దకు రాలేదని, ఒకవేళ వస్తే అన్ని నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలిస్తామని పాటిల్ చెప్పారు. చట్ట ప్రకారమే ముందుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు" అని పేర్కొన్నారు.
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న ఉల్లంఘనలను తాము రాసిన లేఖల్లో సమగ్రంగా వివరించామని తెలిపారు. చట్టవిరుద్ధమైన పనులకు కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని తాము భావించడం లేదని, ఒకవేళ తెలంగాణకు అన్యాయం జరిగితే మాత్రం ఎంతవరకైనా పోరాడతామని హెచ్చరించారు. "తెలంగాణ నీటి హక్కుల పరిరక్షణ కోసం రాజీలేని పోరాటం చేస్తాం. ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు" అని మంత్రి ఉద్ఘాటించారు. రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఈ విషయంలో చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని ఆయన కోరారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. "ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా 724 టీఎంసీలు కాగా, బీఆర్ఎస్ హయాంలో 1,254 టీఎంసీల నీటిని ఆంధ్రప్రదేశ్ తరలించుకుపోతుంటే గత ప్రభుత్వం సహకరించింది" అని ఆయన విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం చేసిన వృధా ఖర్చును ఇతర కృష్ణా బేసిన్ ప్రాజెక్టులపై పెట్టి ఉంటే అవన్నీ పూర్తయ్యేవని అభిప్రాయపడ్డారు. "తుమ్మిడిహట్టి వద్ద కాకుండా మేడిగడ్డ వద్ద కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించడం వల్ల రూ.68 వేల కోట్ల అదనపు భారం పడింది. ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు చాలని సంతకం చేసింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా?" అని ఆయన ప్రశ్నించారు.

ఇకపై ఏటా డీఎస్సీ నిర్వహిస్తాం

ఒక చారిత్రక ఘట్టమని రాష్ట్ర అభివర్ణించారు. ఉండవల్లిలోని తన నివాసంలో పాఠశాల విద్య, ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి, వయోజన విద్య, సమగ్ర శిక్షా విభాగాల ఉన్నతాధికారులతో సుమారు నాలుగు గంటల పాటు సాగిన సుదీర్ఘ సమీక్షా సమావేశంలో ఆయన ఈ కీలక ప్రకటనలు చేశారు. ఏడేళ్ల తర్వాత విజయవంతంగా మెగా డీఎస్సీ చేపట్టామని అన్నారు. పకడ్బందీగా పరీక్ష ప్రారంభించిన యంత్రాంగానికి అభినందనలు తెలుపుతున్నానని వివరించారు. ఇకపై ప్రతిఏటా డీఎస్సీ నిర్వహించి టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని తెలిపారు. పారదర్శకంగా బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ కూడా ప్రారంభించామని మొట్టమొదటి సారిగా 4 వేల మందికి స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించామని చెప్పారు. "రాబోయే నాలుగేళ్లలో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్‌ను దేశానికి ఆదర్శంగా నిలపడమే మా లక్ష్యం" అని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను కూడా పారదర్శకంగా, ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా నిర్వహిస్తున్నామని, వేలాది మందికి ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. రాష్ట్రంలో నూరు శాతం అక్షరాస్యత సాధనే లక్ష్యంగా "అక్షర ఆంధ్ర" కార్యక్రమాన్ని మిషన్ మోడ్‌లో చేపట్టనున్నట్లు మంత్రి ప్రకటించారు. "ప్రస్తుతం రాష్ట్రంలో 15 నుంచి 59 ఏళ్ల మధ్య వయసు వారిలో 81 లక్షల మంది నిరక్షరాస్యులు ఉండటం ఆందోళనకరం. రాబోయే మూడేళ్లలో అక్షరాస్యతలో దేశంలోనే తొలి మూడు రాష్ట్రాల్లో ఏపీ ఒకటిగా నిలవాలి" అని అధికారులకు నిర్దేశించారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు "నైపుణ్యం" యాప్‌ను మరింత పటిష్టం చేయాలని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ కార్యక్రమాలు రూపొందించాలని స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులకు సూచించారు. ఉన్నత విద్యలో సంస్కరణల దిశగా, విశ్వవిద్యాలయాలన్నింటికీ ఒకే ఏకీకృత చట్టం తీసుకురానున్నట్లు తెలిపారు. వైస్ ఛాన్సలర్ల నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని, విద్యార్థులు క్యాంపస్ నుంచి బయటకు వచ్చేసరికి ఉద్యోగ నైపుణ్యాలు కలిగి ఉండాలని ఆకాంక్షించారు. దీనితో పాటు, రాష్ట్రానికి మంజూరైన 125 ఆటిజం కేంద్రాలను వీలైనంత త్వరగా ప్రారంభించి, ఆటిజంతో బాధపడుతున్న చిన్నారులు, వారి తల్లిదండ్రులకు చేయూతనివ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి, వివిధ విభాగాల డైరెక్టర్లు, కమిషనర్లు పాల్గొన్నారు.

# మీనాక్షి నటరాజన్‌తో రేవంత్ కీలక చర్చలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అటు బీఆర్ఎస్ లో చోటు చేసుకుంటున్న పరిణామాలతో సీఎం రేవంత్ దూకుడు పెంచారు. రాజకీయంగా కీలక నిర్ణయాల కు సిద్దం అవుతున్నారు. మంత్రివర్గ విస్తరణ, టీపీసీసీ కార్యవర్గం పైన వచ్చే వారం ఏఐసీసీ అధి నాయకత్వం వచ్చే వారం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. స్థానిక సంస్థల నిర్వహణ పైనా చర్చ జరుగుతోంది. ఇదే సమయంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ తో సీఎం రేవంత్ నిర్వహించిన సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యమంత్రి నివాసానికి వచ్చిన పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షీ నటరాజన్ తో కీలక అంశాల పైన చర్చ జరిగింది. గత పది రోజులుగా పార్టీ నేతలతో మీనాక్షి వరుస సమీక్షలు నిర్వ హించారు. పార్టీ నేతల అభిప్రాయాలను సీఎం రేవంత్ రెడ్డితో మీనాక్షి నటరాజన్ చర్చించారు. పార్లమెంట్ నియోజకవర్గాలకు సంబంధించి అలాగే అసెంబ్లీకి సంబంధించి నేతలతో ఉమ్మడి జిల్లాలకు కొంతమందిని అబ్జర్వర్స్‌ను నియమించారు. వారందరితో వరుసగా పది రోజులపాటు సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఈ విషయాల పైన ఇద్దరు నేతలు చర్చించినట్లు తెలుస్తోం ది. ఈ సమీక్షల వేళ పార్టీ కేడర్ నుంచి వచ్చిన ఫిర్యాదులు ప్రస్తావించిన అంశాల పైన చర్చించి రోడ్ మ్యాప్ ఫిక్స్ చేసినట్లు సమాచారం. పార్టీలో కొన్ని నియోజకవర్గాల్లో ఆధిపత్యపోరుకు సంబంధించి ఫిర్యాదులు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి సంబంధించి జిల్లాలు, నియోజకవర్గాల్లో నేతలు సోషల్ మీడియాలో బలహీనంగా ఉన్ నారని, చాలా మందికి సోషల్ మీడియాపై అవగాహన లేదని గుర్తించినట్లు మీనాక్షీ వివరించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలకు సంబంధించి వివరాలు తెలియవని, వాటిపై వారికి అవగాహన లేకపోవడంతో జనాలకు వివరించలేకపోతున్నారని మీనాక్షికి ఫిర్యాదులు అందాయి. ఈ విషయాలను సీరియస్ గా పరిగణించి అవసరమైన కార్యాచరణ ఖరారు చేయాలని ఇరువురు నేతలు డిసైడ్ అయ్యారు. ఇదే సమయంలో కొత్తగా కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన నేతల వల్ల పాత నేతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారని దీనికి చెక్ పెట్టేలా నిర్ణయాలు ఉండాలని నిర్ణయించారు. త్వరలోనే పార్టీ నియోజకవర్గ నేతల భేటీలు నిర్వహించాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.

# సంపాదకీయం

## మితిమీరిన ఉత్సాహం తగ్గాలి

తొక్కిసలాటతో తప్పెవరిది? జనం ఇంతగా ఎగబడుతున్నారేంటి? చదరపు మీటరుకు ఏడుగురు కన్నా ఎక్కువ మంది ఉంటే పరిస్థితి ప్రమాదకరమని నిపుణులు చెబుతున్నారు.పుష్ప 2 రిలీజ్ సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగి ఒక మహిళ మృతి చెందగా... ఆమె కుమారుడు తీవ్రంగా గాయపడి ఇప్పటికీ కోలుకోలేదు. ఇక వైకుంఠ ఏకాదశి రోజున తిరుపతిలో తొక్కిసలాట జరిగి టీటీడీ చరిత్రలోనే అతి భారీ ప్రాణ నష్టం సంభవించింది. ఆరుగురు ఏకంగా వైకుంఠం చేరుకున్నారు. ఇక మహా కుంభమేళాలో కూడా సరిగ్గా ఇలాంటి తొక్కిసలాటల్లోనే పదుల సంఖ్యలో ప్రాణాలు పోయాయి.ఇప్పుడు చూస్తే ఆర్సీబీ గెలిచిందన్న సంతోషంలో బెంగళూరు చిన్నసామి స్టేడియంలో విజయోత్సవాలకు పెద్ద సంఖ్యలో అభిమానులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగి 11 మంది ప్రాణాలు కోల్పోయారు. 33 మంది వరకూ గాయ పడ్డారు. ఈ ఏడాది ఐపీఎల్ విన్నర్లకు ప్రభుత్వం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఇది కేవలం 30 నలబై వేల మంది మాత్రమే పట్టేంత చిన్న స్టేడియం. లక్షలాది మంది రావడంతో అంతా రసాబాస అయిపోయింది. చిన్నబిడ్డ నలిగిపోవడంతో పాటు ఒకరికి కత్తిపోట్లంటే పరిస్థితేంటో ఊహించుకోవచ్చు. ఇప్పుడున్న రోజుల్లో ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతూ ప్రాణాలు కోల్పోవడం ఆందోళనకరం. ఎందుకంటే ఇప్పుడు అంతగా ఎగబడాల్సిన అవసరమే లేదు. నిజానికి ఐపీఎల్ అన్నది చాలా చాలా చిన్న విషయం. ఎందుకంటే అది ఏం పెద్ద ట్రోఫీ కాదు. కాకుంటే ఇక్కడ కన్నడ జనం ఎన్నో ఎదురు చూపుల తర్వాత వచ్చిన కప్పు కావడం.. కోహ్లీ ఫ్యాన్స్ కి ఇదొక పండగ రోజే కాదనడం లేదు. కానీ ఇలాంటి ప్రాతాలకు వెళ్లడంలో ప్రజలదే తప్పనుకోవాలి. గతంలో తమ అభిమాన నాయకుడ్ని కావచ్చు, క్రికెటర్ని కావచ్చు దగ్గర్నుంచి చూసే ఛాన్స్ ఉండక పోయేది. అదే ఇప్పుడు ఎల్ఈడీ స్క్రీన్లు వచ్చేశాయ్. ఇంట్లో కూడా పెద్ద ఎత్తున బుల్లి తెరలు పెట్టుకుని. డైరెక్ట్ లైవ్ ఎక్స్ పీరియన్స్ ట్రై చేయొచ్చు. పుష్ప 2 విషయమే తీసుకుంటే ఇప్పుడున్న పైరసీ ఓటీటీ మానియాలో అంతగా సినిమా చూడ్డానికి ఎగబడ్డమేంటి? అది కూడా ప్రీమియర్ షో చూడ్డానికి పోటీపడ్డం ముమ్మాటికీ తప్పే. ఇందులో ఆ కుటుంబం తప్పే ఎక్కువ అని భావించాల్సి ఉంటుంది. ఇక తిరుమలలో ఇదే వైకుంఠ ద్వారా దర్శనానికి పది రోజుల పాటు అవకాశముంటుంది. ఎప్పుడైనా వెళ్లొచ్చు. కానీ జనం ఎగబడ్డంతో అక్కడా పరిస్థితి అదుపుతప్పింది. ఇప్పుడు టీటీడీ ఎన్నేసి లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇచ్చినా.. పోయిన వారి ప్రాణాలు తిరిగొస్తాయా? అయిన వారిని పోగొట్టుకున్న కుటుంబాల వెత తీరుతుందా? ఇక కుంభమేళా పరిస్థితి కూడా అంతే.. అదే పనిగా పర్వదినాలపుడు వెళ్లడం సరి కాదు. కానీ జనం ఎగబడి భారీ ఎత్తున ప్రాణాలు కోల్పోతున్నారు. గతంలో కనీ వినీ ఎరుగని రీతిలో.. ఢిల్లీ రైల్వే స్టేషన్లో కూడా తోపులాట జరిగి జనం మృతి చెందారంటే పరిస్థితి ఊహించుకోవచ్చు. అంత పిచ్చి చాదస్తమేంటి? మహా కుంభమేళాకు వెళ్లని వాళ్లు బతికి ఉంటే వెళ్లిన వాళ్లు చనిపోవడాన్ని ఏమని అర్థం చేసుకోవాలి???ఇప్పుడు చూస్తే చిన్నస్వామి స్టేడియం విషయం. అంతగా ఎగబడ్డంలో పబ్లిక్ దే తప్పుగా భావించాలి. ఇప్పటి రోజుల్లో పది మంది గుమిగూడే చోటకు వెళ్లడంలో వారి వారిదే తప్పు అవుతుంది. అంతగా ఎగబడాల్సిన అవసరం ఏముంది? ఇప్పుడా 11 మంది మృతుల్లో ఎందరు తల్లిదండ్రుల ఆశాజ్యోతులైన కుర్రాళ్లుంటారు? వారిని కోల్పోయిన ఆ పేరెంట్స్ కడుపుకోత ఎంతిచ్చి రుణం తీర్చుకోగలం.ఇలాంటి మానసిక స్థితి పూర్తిగా తప్పు. ఇదే కోహ్లీ తనను చూడ్డానికి జనం రావాలనుకుంటాడు, కానీ ఇలా ఎవర్నో చూడ్డానికి ఎగబడడు. కోహ్లీని చూస్తే ఏమొస్తుంది? తన కోసం జనం చచ్చేంతగా ఎగబడ్డాడని అతడనుకోవడం మినహా మరేదైనా లాభం ఉంటుందా? అతడి సంగతి అలా ఉంచితే ఇపుడా తల్లిదండ్రులు కుటుంబ సభ్యుల కడుపుకోత తీర్చేవారెవరు? ఈ దిశగా వీరంతా ఎందుకు ఆలోచించడం లేదు!!!ఒక్కోసారి క్రౌడ్ ఎగబడితే అక్కడున్న పోలీస్ సపోర్ట్ కూడా సరిపోదు. ఇక్కడే కాదు ఎక్కడైనా సరే పోలీసు సిబ్బంది ఎంత మంది జనం ఉన్నారో అంత మందికి సరిపడా ఉండరు. ఇలా ఎగబడితే వాళ్లు కూడా చేతులెత్తేయడం ఖాయం.

ఏదైనా ఒక కార్యక్రమానికి ప్రజలు ఎంత మంది హాజరవుతారన్న అంచనా లేకపోవడం, దానికి తగ్గట్టు నిర్వాహకులు లేదా అధికారులు ఏర్పాట్లు చేయకపోవడం ఈ తొక్కిసలాట మరణాలకు కారణం అవుతున్నాయి. అంచనాకు మించి జనాలు వస్తే వారు రావడానికి, వెళ్లడానికి తగిన ద్వారాలు ఏర్పాటు చేయలేకపోవడం, క్యూ పద్ధతిని అమలు చేయడంలో విఫలం కావడం, పోలీసుల నియంత్రణా లోపాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఏదైనా ఒక ఉత్సవం లేదా సభ జరిగినప్పుడు టపాసులు పేలడం దగ్గర నుంచి ఏదైనా పెద్ద శబ్దాలు వస్తే అక్కడ గుమికూడిన ప్రజల్లో భయాందోళనలు కలుగుతుంటాయి. అదే సమయంలో ఏదైనా వదంతి వ్యాప్తి చెందితే ప్రజలు ఒక్కసారిగా భయంతో పరుగులు తీయడం జరుగుతుంది. అలాంటి అవాంఛనీయ కదలికలు తొక్కిసలాటకు కారణమవుతున్నాయి.

చాలా సందర్భాల్లో ఈ వదంతుల కారణంగా భయపడి పరుగులు తీయడం ద్వారా ప్రాణాలు కోల్పోయిన ఘటనలు నమోదు అవుతున్నాయి. ఏదైనా సభకు లేదా ఉత్సవాలు, జాతరలకు లక్షలాదిగా తరలి వచ్చే ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించడంలో నిర్వాహకులు తప్పులు చేస్తుంటారు. బలహీనమైన బారికేడ్లు ఏర్పాటు చేయడం, సరైన లైటింగ్ సదుపాయాలు కల్పించకపోవడం, నాణ్యత లేని తాత్కాలిక నిర్మాణాలు చేయడం వల్ల అవి కూలడం వంటి ఘటనల వల్ల కూడా తొక్కిసలాటలు జరుగుతున్నాయి.నిజానికి బెంగళూరు పోలీసులు చాలా చాలా స్ట్రిక్ట్. స్పీడ్ లిమిట్ పెరిగితే వేగంగా దూసుకెళ్తున్న బండ్ల మీద లాఠీలు విసురుతారు. అలాంటి పోలీసుల వల్ల కూడా ఈ తొక్కిసలాట కంట్రోల్ కాలేదంటే పరిస్థితి ఊహించుకోవచ్చు. ఇప్పుడు కోహ్లీని చూడ్డానికి ఎగబడ్డారు సరే. మరి ఆయన్ను చూడ్డానికే వీరు లేరు. అలాంటి పరిస్థితి తెచ్చుకోవడం తప్పు.. కోహ్లీ కావచ్చు అతడి టీమ్ మేనేజ్మెంట్ కావచ్చు టీమ్ మెంబర్స్ కావచ్చు.. పోలీసుల తప్పు కూడా ఉండక పోవచ్చు. అంతగా ఎగబడ్డ జనానిదే అవుతుందని అంటారు సామాజికవేత్తలు.

# రోజ్ యాపిల్... దీని బెనిఫిట్స్ తెలిస్తే వదిలిపెట్టరు



రోజ్ యాపిల్.. ఈ పేరు వినగానే చాలామంది యాపిల్ పండులా ఉంటుందని భావిస్తారు. కానీ, వాస్తవానికి ఇది జామపండ్ల కుటుంబానికి చెందిన ఒక ప్రత్యేకమైన పండు. దీనిని మలబార్ ప్లమ్, వాటర్ యాపిల్, జంబూ ఫలం, గులాబ్ జామ్ పండు వంటి అనేక పేర్లతో పిలుస్తారు. ఆకర్షణీయమైన రంగు, విలక్షణమైన రుచితో పాటు, రోజ్ యాపిల్ అసంఖ్యాకమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. పేరులో "యాపిల్" ఉన్నప్పటికీ, ఈ ఉష్ణమండల పండు రుచి యాపిల్‌ను పోలి ఉండదు. రోజ్ యాపిల్ తిన్నప్పుడు తొలుత కొద్దిగా కరకరలాడుతూ, తీపిగా, పండ్ల రుచిని అందించి, ఆ తర్వాత గులాబీ పువ్వుల సువాసనను గుర్తుకు తెస్తుంది.

**- రోజ్ యాపిల్ అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. వాటిలో ముఖ్యమైనవి:**

**మధుమేహం నియంత్రణ:** రోజ్ యాపిల్‌లో ఉండే "జాంబోసిన్" అనే సేంద్రియ సమ్మేళనం, పిండిపదార్థాలు చక్కెరగా మారే ప్రక్రియను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది శరీరంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడానికి దోహదపడుతుంది. అలాగే, దీనిలో ఉండే మాలిక్ యాసిడ్ గ్లూకోజ్ వినియోగాన్ని క్రమబద్ధీకరించడంలో తోడ్పడుతుంది.

– **గుండె ఆరోగ్యం మెరుగుదల:** గుండె ఆరోగ్యానికి అవసరమైన ఖనిజాలు రోజ్ యాపిల్‌లో పుష్కలంగా ఉన్నాయి. దీనిలో అధిక స్థాయిలో ఉండే పొటాషియం, సోడియం వంటివి కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. తద్వారా గుండెపోటు, అధిక రక్తపోటు, పక్షవాతం వంటి తీవ్రమైన సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

– **రోగనిరోధక శక్తి వృద్ధి:** రోజ్ యాపిల్‌లో విటమిన్ సి, విటమిన్ ఎ వంటి విటమిన్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి సూక్ష్మజీవుల వల్ల కలిగే ఇన్ఫెక్షన్ల నుంచి శరీరాన్ని రక్షించి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఐరన్, కాల్షియం వంటి ఇతర పోషకాలు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచి, వివిధ అంటువ్యాధుల నుంచి కాపాడతాయి.

– **జీర్ణక్రియ మెరుగుదల:** రోజ్ యాపిల్‌లో ఉండే డైటరీ ఫైబర్ మలబద్ధకం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. రోజ్ యాపిల్ గింజలు కూడా విరేచనాలు, వాంతులు వంటి కడుపు సమస్యలను నియంత్రించడంలో ఉపయోగపడతాయి.

– **శరీర బరువు నిర్వహణ:** రోజ్ యాపిల్‌లో అధికంగా ఉండే ఫైబర్ కంటెంట్ వల్ల, ఈ పండును తిన్నప్పుడు కడుపు నిండిన భావన కలుగుతుంది. ఇది అతిగా తినడాన్ని నిరోధించి, శరీర బరువును అదుపులో ఉంచుకోవడానికి సహాయపడుతుంది.

– **ఎముకల ఆరోగ్యం:** 100 గ్రాముల పచ్చి రోజ్ యాపిల్‌లో సుమారు 29 మిల్లీగ్రాముల కాల్షియం ఉంటుంది. ఇది ఎముకల నిర్మాణానికి, సాధారణ ఆరోగ్యానికి అవసరమైన ముఖ్యమైన ఖనిజం. దంతాలను ఆరోగ్యంగా ఉంచడంలో కూడా ఇది సహాయపడుతుంది. రోజ్ యాపిల్‌లో మెగ్నీషియం, పొటాషియం కూడా తగినంత పరిమాణంలో ఉంటాయి, ఇవి కూడా ఎముకల ఆరోగ్యానికి చాలా కీలకం.

– **కాలేయం, మూత్రపిండాల శుద్ధి:** పోషకాహార లోపం, రక్తహీనత లేదా ఇన్ఫెక్షన్ల కారణంగా కాలేయ వ్యాధులు సంభవించవచ్చు. రోజ్ యాపిల్‌ను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా, వీటిలో కొన్నింటికి చికిత్స చేయవచ్చు. రోజ్ యాపిల్‌లో ఉండే యాంటీఆక్సిడెంట్లు కాలేయ సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కోవడంలో సహాయపడతాయి.

– **క్యాన్సర్ నివారణ:** రోజ్ యాపిల్‌లోని విటమిన్లు వివిధ రకాల క్యాన్సర్ల నుంచి శరీరాన్ని రక్షించగలవు. విటమిన్ ఎ, విటమిన్ సి వంటివి కణితులు, క్యాన్సర్ కణాల అభివృద్ధిని ఎదుర్కొంటాయి. అందువల్ల, రోజ్ యాపిల్స్‌ను రోజూవారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల క్యాన్సర్ ముప్పు తగ్గే అవకాశం ఉంది.

– **ఆరోగ్యకరమైన చర్మం:** రోజ్ యాపిల్‌లో లభించే విటమిన్ సి యాంటీఆక్సిడెంట్‌గా పనిచేసి, శరీర కణాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది బ్యాక్టీరియా, ఫంగల్ ఇన్ఫెక్షన్ల నుంచి కూడా రక్షణ కల్పించి, ఆరోగ్యకరమైన, అందమైన చర్మాన్ని నిర్వహించడానికి సహాయపడుతుంది. రోజ్ యాపిల్ ఆకుల సారాలను చర్మ సంరక్షణ ఉత్పత్తులలో కూడా విస్తృతంగా ఉపయోగిస్తారు.

– **డీహైడ్రేషన్ కు విరుగుడు:** శరీరాన్ని బాగా హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం చాలా అవసరం. రోజ్ యాపిల్‌లో అధిక నీటిశాతం ఉంటుంది, ఇది శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో సహాయపడుతుంది.

**- ఇతర ప్రయోజనాలు**

- గర్భధారణ సమయంలో ఐరన్, విటమిన్లను అందిస్తుంది.
- గింజలు, ఆకులు జ్వరాల చికిత్సలో ఉపయోగపడతాయని నమ్ముతారు.
- జ్ఞాపకశక్తి, గ్రహణశక్తిని పెంచగలదు.
- మశూచి, కీళ్ల వాపులకు వ్యతిరేకంగా ప్రభావవంతంగా పనిచేస్తుందని చెబుతారు.
- ఆకులు కండ్ల కలక చికిత్సకు సహాయపడతాయి.
- శరీర కణజాలాలను, దెబ్బతిన్న కణాలను బాగు చేయడంలో సహాయపడుతుంది.

రోజ్ యాపిల్ అనేక రకాల ముఖ్యమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. అయితే, ఈ పండ్లు త్వరగా పాడైపోయే అవకాశం ఉన్నందున, వీటిని జామ్ లేదా జెల్లీ రూపంలో నిల్వ చేసుకోవచ్చు. అన్ని ఇతర ఆహార పదార్థాల మాదిరిగానే, వీటిని కూడా మితంగా తీసుకోవాలి, సమతుల్య ఆహారం తీసుకోవడం మర్చిపోకూడదు.

# మీ మెదడు షార్ప్‌గా ఉండాలా?

## - ఈ 3 పనులు అస్సలు చేయొద్దు



మన మెదడు అత్యంత శక్తివంతమైనది, సున్నితమైనది కూడా. సుమారు 1.3 కిలోల బరువుండే ఈ అవయవం నుంచే మన ఆలోచనలు, జ్ఞాపకాలు రూపుదిద్దుకుంటాయి. అయితే, మెదడును చురుగ్గా ఉంచుకోవడానికి ఎప్పుడూ కొత్త విషయాలు నేర్చుకోవడం లేదా ఒత్తిడికి గురిచేయడం మాత్రమే మార్గం కాదు. కొన్ని అనవసరమైన పనులకు దూరంగా ఉండటం కూడా అంతే ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. యూనివర్సిటీ ఆఫ్ మిచిగాన్‌కు చెందిన న్యూరాలజీ ప్రొఫెసర్ డాక్టర్ బైబింగ్ చెన్, మెదడు ఆరోగ్యం విషయంలో తాను కొన్ని విషయాలకు దూరంగా ఉంటానని, వాటిని ఇతరులు కూడా తెలుసుకోవాలని 'సీఎన్‌బీసీ మేక్ ఇట్' కు వివరించారు. రోజువారీ జీవితంలో చిన్న చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, మెదడు దృఢత్వంపై సానుకూల ప్రభావం చూపవచ్చని ఆయన తెలిపారు.

### - జీపీఎస్‌పై అతిగా ఆధారపడవద్దు

డాక్టర్ చెన్ వీలైనంత వరకు జీపీఎస్ వాడకాన్ని తగ్గిస్తానని చెబుతున్నారు. లండన్ టాక్సీ డ్రైవర్లపై జరిపిన ఒక ముఖ్యమైన అధ్యయనంలో, నిరంతరం దారులను గుర్తుపెట్టుకోవడం వల్ల వారి మెదడులోని జ్ఞాపకశక్తికి కీలకమైన 'హిప్పోక్యాంపస్' భాగం ఇతరుల కంటే పెద్దదిగా, చురుగ్గా ఉన్నట్లు తేలింది. అదేవిధంగా, ప్రాదేశిక అవగాహన ఎక్కువగా ఉపయోగించే అంబులెన్స్ డ్రైవర్ల వంటి వృత్తులలో ఉన్నవారికి అల్జీమర్స్ వ్యాధి వచ్చే ప్రమాదం తక్కువగా ఉన్నట్లు గమనించారు. మెదడు దారులను గుర్తుంచుకోవాల్సిన అవసరం లేనప్పుడు లేదా దృశ్య జ్ఞాపకశక్తిని ఉపయోగించనప్పుడు, ఆ నరాల మార్గాలు బలహీనపడతాయి. చిన్న చిన్న దారులను మనసులోనే ఊహించుకోవడం, ముఖ్యమైన ప్రదేశాలను గుర్తుంచుకోవడం లేదా మ్యాప్‌ను గీయడం వంటివి మెదడును చురుగ్గా ఉంచుతాయి.

### - ఎనర్జీ డ్రింకులకు దూరం

చక్కెర, కెఫిన్ అధికంగా ఉండే ఎనర్జీ డ్రింకుల పట్ల డాక్టర్ చెన్ హెచ్చరిస్తున్నారు. ఇవి తాత్కాలికంగా ఉత్సాహాన్నిచ్చినట్లు అనిపించినా, వీటిని అధికంగా తీసుకోవడం వల్ల నిద్రలేమి, ఆందోళన, కొన్ని తీవ్రమైన సందర్భాల్లో మూర్ఛలు కూడా రావచ్చని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. కొన్ని ఎనర్జీ డ్రింకులలో ఉండే టారిన్, బి-విటమిన్లు నియంత్రిత పరిమాణంలో ఉండకపోవచ్చు. ఈ రసాయనాలు మెదడు సహజ పనితీరుకు అంతరాయం కలిగించి, దీర్ఘకాలంలో నిద్ర చక్రాన్ని దెబ్బతీయడంతో పాటు మానసిక గందరగోళానికి దారితీయవచ్చని ఆయన తెలిపారు. వీటికి బదులుగా, ఎండలో కాసేపు నడవడం, ఒక గ్లాసు నిమ్మరసం తాగడం లేదా శ్వాస వ్యాయామాలు చేయడం వంటివి మెదడుకు సహజంగా ఉత్తేజాన్నిస్తాయి.

### - ఓవర్-ది-కౌంటర్ మందుల మితిమీరిన వాడకం తగదు

కొన్ని సాధారణ మందులను తరచుగా వాడటం వల్ల కూడా సమస్యలు తలెత్తుతాయని డాక్టర్ చెన్ చెబుతున్నారు. ఉదాహరణకు, పెప్టో-బిస్మాల్ వంటి మందులను ఎక్కువగా వాడటం వల్ల కొందరిలో 'బిస్మత్ టాక్సిసిటీ' ఏర్పడి, మతిమరుపు వ్యాధి లక్షణాలు కనిపించాయట. అలాగే, ఆరోగ్యం కోసం జింక్ ఎక్కువగా తీసుకున్న కొందరు రోగులలో వెన్నుపాముకు కోలుకోలేని నష్టం వాటిల్లిన సందర్భాలున్నాయి. సమస్య మందులతో కాదు, వాటిని దుర్వినియోగం చేయడంలోనే ఉంది. జలుబు మందుల వంటివి కూడా అతిగా వాడితే, ముఖ్యంగా వృద్ధులలో, జ్ఞాన పనితీరుపై ప్రభావం చూపుతాయి. లక్షణాలు స్వల్పంగా ఉన్నప్పుడు విశ్రాంతి, తగినంత నీరు తాగడం లేదా వైద్యుడు ఆమోదించిన ఇంటి నివారణలను ప్రయత్నించాలి. ఎప్పుడూ వైద్యులు సూచించిన మోతాదులోనే మందులు వాడాలి.

### - మెదడు ఆరోగ్యాన్ని తిరిగి పొందడం సులభమే

మెదడు శక్తిని పెంచుకోవడానికి ఖరీదైన సప్లిమెంట్లు లేదా ప్రత్యేకమైన పద్ధతులు అవసరం లేదు.

### న్యూరాలజిస్టులు తరచుగా సూచించే కొన్ని సాధారణ అలవాట్లు

- ప్రతిరోజూ కనీసం 15 నిమిషాల పాటు ఏదైనా కొత్త విషయం చదవడం, ముఖ్యంగా నాన్-ఫిక్షన్ లేదా పజిల్స్ చేయడం.
- తెలియని దారులలో ప్రయాణించడం లేదా కొత్త భాషలు నేర్చుకోవడం వల్ల మెదడులోని ఉపయోగించని ప్రాంతాలు చురుగ్గా మారతాయి.
- రోజులో అప్పుడప్పుడు కాస్త విరామం తీసుకుని, ధ్యానం చేయడం, శ్వాస మీద దృష్టి పెట్టడం, చుట్టూ ఉన్న పరిసరాలను గమనించడం.

ఇటువంటి పద్ధతులు 'న్యూరోప్లాస్టిసిటీ'ని (మెదడు కొత్త కనెక్షన్‌లను ఏర్పరచుకునే సామర్థ్యం) ప్రేరేపిస్తాయి. నిజమైన మేధో బలం ఇక్కడే ఉందని నిపుణులు తెలియజేస్తున్నారు.

## 8న సాయి గీత ఆశ్రమంలో
# ఉచిత ఆస్థమా వైద్య శిబిరం



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) పవిత్రమైన మృగశిర ను పురస్కరించుకొని మేడ్చల్ జిల్లా కండ్లకోయ లోని సాయి గీత ఆశ్రమం లో ఉచిత ఆస్థమా వైద్య శిబిరం ను నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల నుండి ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నామని తెలిపారు. ముఖ్యంగా ఆస్థమా, శ్వాస సంబంధిత సమస్యలు ఉన్నవారు మృగశిర నాడు ఇచ్చే ప్రత్యేక మందును తీసుకోవడం వల్ల, ఆస్థమా లాంటి సమస్యల నివారణకు ఉపశమనం లభిస్తుందని తెలిపారు. ఈ అరుదైన అవకాశాన్ని వినియోగించుకుని, ఆస్థమా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఇతర సమాచారం కోసం 9095383940, 9491248247 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణకు
# ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి

- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు : జోగినిపల్లి రవీందర్ రావు
- బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా జోగినిపల్లి రవీందర్ రావు జన్మదిన వేడుకలు





బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు,మాజీ రాజ్యసభ సభ్యులు,(ఎంపీ) జోగినిపల్లి సంతోష్ కుమార్ పితృమూర్తి జోగినిపల్లి రవీందర్ రావు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం బోయినిపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కరీంనగర్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి, కేక్ కట్ చేయించి మిఠాయిలు పంచి,నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కి పాటుపడడంలో వారికి భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ఇలాటి జన్మ9వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టి కర్త, మాజీ ఎంపీ(రాజ్యసభ) జోగినిపల్లి సంతోష్ కుమార్ పిలుపు మేరకు వారి ఇంటి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జోగినిపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు విధిగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ జడ్పీటీసీ, పార్టీ అధ్యక్షులు కత్తెరపాక ఉమా కొండయ్య, మాజీ వైస్ ఎంపిపి కొనుకటి నాగయ్య, మాజీ జడ్పీటీసీ కొనుకటి లచ్చిరెడ్డి,జిల్లా నాయకులు అనుముల భాస్కర్, మాజీ ఎంపీటీసీ ఐరెడ్డి గీతా-మల్లారెడ్డి, జంగడి సంజయ్, శ్రీనివాస్, హరిత జన5సభ్యులు కమల్ గౌడ్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అడ్డగోలుగా లంచాలు తింటున్న ప్రభుత్వ అధికారులు

- అడ్డంగా ఏసీబి కి బుక్ అయితున్న వైనం

ఏసీబీ వలలో శామీర్పేట్ బిల్ కలెక్టర్, కంప్యూటర్ ఆపరేటర్

రూ. 20 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టివేత



శామీర్ పేట్ (ప్రశ్న న్యూస్) ప్రభుత్వ అధికారుల్లో లంచాల బుద్ధి అసలు తగ్గడం లేదు. లంచం ఇస్తేనే పని లేకుంటే లేదు అన్నట్లుగా మారింది ప్రభుత్వ అధికారుల, సిబ్బంది తీరు. ప్రతి పనికి ప్రతి అధికారి సిబ్బంది ఓ రేటు తీసుకుంటున్నారు మరి నెలకు ప్రభుత్వమిచ్చే జీతాలు ఎందుకోసమో.? అవినీతిలో దొరికిన అధికారులు పూర్తిగా ఉద్యోగం నుండి తొలగిస్తేనే ఈ అవినీతికి చెక్ పెట్టొచ్చంటూ ప్రజలు బాహాటంగా ప్రభుత్వానికి వినతులు అందిస్తున్నారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా తూముకుంట మున్సిపాలిటీ పరిధి శామీర్పేటలో బిల్ కలెక్టర్ గా పని చేస్తున్న రాంరెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ శ్రావణ్ 20 వెయ్యిలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. రెండు ఇండ్ల కొనుగోలు చేసి మ్యుటేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న వ్యక్తి వద్ద 20 వెయ్యిలు డిమాండ్ చేశారని ఎసిబి డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపారు. సంవత్సరంన్నర కాలంగా మ్యుటేషన్ కోసం తిరుగగా, శామీర్పేట్ వార్డు ఆఫీసులో పని చేసే బిల్ కలెక్టర్ రాంరెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ శ్రావణ్ పని చేయించేందుకు 20 వెయ్యిలు డిమాండ్ చేసినట్లు తమకు ఫిర్యాదు అందినట్లు డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపారు. శుక్రవారం లంచం డబ్బులు తీసుకుంటుండగా వల పన్ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు ఎసిబి డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపారు. ఈ కేసుతో ఇంకా ఎవరెవరికి సంబందాలు ఉన్నాయనే కోణంలో ఇంకా దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## రంగురంగుల బ్రౌచర్లతో మభ్యపెట్టారు
# సాకేత్ ప్రణామం వయోవృద్ధులు

**-రేరా కోర్టును ఆశ్రయిస్తే రేరా తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది : సాకేత్ ప్రణామం వయోవృద్ధులు**

**-సాకేత్ ప్రణామం సమస్యలపై నివాసితుల ఆందోళన**

**-పర్యావరణం,పరిశుభ్రత లేకుండా యాజమాన్యం ప్రవర్తిస్తున్నారు**

**-సరైన సెక్యూరిటీ లేకపోవడంతో అనేక దుర్ఘటనలు జరిగాయి**

**-13 లోపు సాకేత్ ప్రణామం బిల్డర్ స్పందించకపోతే 14వ తేదీ శనివారం రోజు ధర్నా చేస్తాం**







మేడ్చల్ (ప్రశ్న న్యూస్) అద్భుతమైన సౌకర్యాలు కల్పిస్తున్న ఏకైక భవన నిర్మాణ సంస్థ సాకేత్ ప్రణామం అని రంగురంగుల బ్రౌచర్లతో మభ్యపెట్టి తమ చేత ఫ్లాట్లు, ఇల్లు చూపి కొనుగోలు చేయించి తమను మోసం చేశారని గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలోని సాకేత్ ప్రణామం అపార్ట్మెంట్, భూసత్వ విల్లాలలో ఫ్లాట్లు, ఇళ్లు కొనుగోలు చేసి నివాసం ఉంటున్న వయోవృద్ధులు, నివాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు వయోవృద్ధులు, నివాసితులు నేటి దినపత్రిక సూర్య ప్రతినిధులతో శుక్రవారం మాట్లాడుతూ పర్యావరణం,పరిశుభ్రత లేకుండా యాజమాన్యం ప్రవర్తిస్తున్నారని, సరైన సెక్యూరిటీ లేకపోవడంతో అనేక దుర్ఘటనలు జరిగాయని పేర్కొన్నారు. సమస్యలపై న్యాయం కోసం రేరా కోర్టును ఆశ్రయిస్తే రేరా తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని సాకేత్ ప్రణామంలోని వయోవృద్ధులు తెలిపారు. రేరా కోర్టు తీర్పుకు అనుగుణంగా అరవై రోజుల్లో పెండింగులో ఉన్న పనులు పూర్తి చేయాల్సిన సాకేత్ ప్రణామం నత్త నడకన పనులు సాగిస్తుందని పేర్కొన్నారు. అసోసియేషన్ ను ఏర్పాటు చేసి నిర్వహణ బాధ్యత తమకు అప్పగించాలని కోరినా పట్టించుకోకపోవడంతో అపార్ట్మెంట్ లోని కొందరు సీనియర్ సిటిజన్లు ఫ్రెండ్స్ అసోసియేషన్ తో ముందుకెళ్లి రేరాకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన విషయం తెలుసుకున్న సాకేత్ ప్రణామం సంస్థ యాజమాన్యం తమకు అనుకూలంగా ఉండే వారితో కోపరేటివ్ సొసైటీ అసోసియేషన్ రిజిస్టర్ చేయించి పాలనా భాద్యతలు చేపట్టారు. కమిటీకి నిధులు ఇవ్వకుండా పర్యవేక్షణ మాత్రమే అప్పగించారని తెలిపారు. నగరంలో ఎక్కడా లేని విధంగా చదరపు అడుగుకు రూ.5 చొప్పున నిర్వహణ చార్జీలు వసూలు చేయడంతో నిర్వాసితులు ఆందోళన చేశారు. ఫలితంగా రూ.4 చొప్పున మాత్రమే చెల్లించాలని నిర్ణయించారు. కాగా వసూలు చేసిన సొమ్ముకు సంబంధించి జమా ఖర్చుల వివరాలు ఇవ్వలేదని ఫ్రెండ్స్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ వల్లభేంద్ర రెడ్డి తెలిపారు. ఈ నెల 13 లోపు సాకేత్ ప్రణామం అపార్ట్మెంట్ బిల్డర్ స్పందించకపోతే 14వ తేదీ శనివారం రోజు ధర్నా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రతినిధులు సురేఖ రాజ్ కుమార్, రామా రావు, శ్రీరామ్మూర్తి నాయుడు, రామకృష్ణ రాజు, వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, రామారావు, వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, డాక్టర్ వల్లభేంద్ర రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

### రేరా కోర్టు ఇచ్చిన తీర్పులోని అంశాలు :

-వర్షపు నీరు లీకేజులు, విద్యుత్తు అంతరాయాలు, సీలింగ్ నిర్మాణంలో లోపాలు వంటి వాటిని 60 రోజుల్లోగా పరిష్కరించాలి

-ప్రతీ నెలా నిర్వహణా వ్యయం, జమా ఖర్చులు నోటీస్ బోర్డుపై ప్రదర్శించాలి

-రక్షిత తాగునీటిని నిల్వచేసే విధంగా ఏర్పాట్లు చేయాలి

-నివాసితులకు సమీపంలో ధూళి చేరకుండా కొత్త నిర్మాణ పనులు చేసుకోవాలి

-సీనియర్ సిటిజన్స్ ఆరోగ్యం కోసం పెట్టిన క్లినిక్ లో వైద్యుడు అందుబాటులో ఉండాలి.

వారితో చేసుకున్న ఒప్పంద పత్రాలను ప్రదర్శించాలి

-నిర్వాసితులకు నిర్వహణా బాధ్యత అప్పగించాలి.

ఇప్పటికే ఉన్న ఫ్రెండ్స్ అసోసియేషన్ సమస్యలపై తమ నివేదికను విడుదల చేసే అవకాశం ఉంటుంది

-అసోసియేషన్ లో బిల్డర్ జోక్యం ఉండకూడదని వారు తెలిపారు

**క్యాంటీన్ కాస్ట్లీ : చంద్రశేఖర్ , ఎ- బ్లాక్** ప్రమాణంలో క్యాంటీన్ కాంట్రాక్టర్ కి అకామడేషన్ ఫ్రీగా ఇచ్చాము. కరెంటు ఖర్చు , క్లీనింగ్ ఖర్చు మా మైంటెనెన్సు నుంచే చల్లిస్తున్నాము. అయినా బయట హోటళ్ల కంటే ఎక్కువ బిల్ వసూలు చేస్తున్నారు. బిల్డర్తో క్యాంటీన్ నిర్వాహకులు చేసుకున్న ఒప్పందం రహస్యంగా ఉంచారు. ఈ అన్యాయాన్ని ప్రశ్నించినందుకు నన్ను శత్రువుగా చూస్తున్నారు.

**ఇక్కడ వివక్ష ఉంది : సురేఖ రాజ్ కుమార్** బిల్డర్ కులానికి చెందినవారు సాకేత్ లో ఆధిపత్యం వహిస్తున్నారు. ప్రణామం వెల్ఫేర్ కమిటీలో ప్రధాన బాధ్యులందరూ వారే. వాళ్ల మాటే సాగుతోంది. స్వేచ్ఛా వాతావరణంలో ఎన్నికలు జరగలేదు.

**నిర్మాణంలో నాణ్యత లేదు : రామారావు , ఎ బ్లాక్**

లీకేజీలతో వర్షాకాలం ఇబ్బంది పడుతున్నాము. లోపల నడక దారి గుంతలుగా ఉంది. వర్షం పడితే బాటపై నీరు నిలిచి వాకింగ్ కుదరదు. కరెంటు పోయినపుడు జనరేటర్ , అడిగితే తప్ప ఆన్ చేయరు. చదరపు అడుగుకు నాలుగు రూపాయల చొప్పున చెల్లిస్తున్నాం. ఆ డబ్బంతా దేనికి ఖర్చు చేస్తున్నారో లెక్కలు చెప్పరు.

**పార్క్ లేదు : రాజు , బి- బ్లాక్**

ఫ్లాట్ కొన్నప్పుడు పార్క్ ఉందని అన్నారు. ఇప్పుడు ఆ పార్క్ విల్లాలకు చెందినదని అంటున్నారు. మేము పార్కులోకి వెళ్లకుండా ఇనుప గ్రిల్ తో మూసేశారు. వాడిన నీటిని శుద్ధిచేసి టాయిలెట్ కి పంపిస్తున్నారు. కానీ అ నీటిని అపరిశుభ్రంగా ఖాళీ స్థలం లో పోస్తున్నారు.

### దోపిడీ జరిగినా దిక్కు లేదు : పూర్ణచంద్రశాస్త్రి:

ఒక రోజు సెక్యూరిటీ వ్యక్తిని గుర్తుతెలియని వ్యక్తులు కొట్టి పారిపోయారు. మరో రోజు ఒక వృద్ధురాలిని దుండగులు ఎత్తుకెళ్లారు. ఇటీవల రామదర్బార్ లో బంగారం దొంగతనం జరిగింది. సొసైటీ వారు చర్యలు తీసుకోలేదు.

## ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల
# ఆత్మ గౌరవానికి ప్రతీక

- ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే : ఆది శ్రీనివాస్
- చింతల్ ఠాణాగ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ప్రభుత్వ విప్ :ఆది



వేములవాడ,(ప్రశ్న న్యూస్) ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..శుక్రవారం వేములవాడ అర్బన్ మండలం చింతల్ ఠాణా గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లును రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు.. లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గంలో మంజూరి అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం శరవేగంగా కొనసాగుతున్నాయని అన్నారు..రాష్ట్రంలోని నిరుపేదలు, గూడు లేనివారు ఆత్మగౌరవంతో బతకాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించిందనీ తెలిపారు.

గత ప్రభుత్వం పది సంవత్సరాలపాలనలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేయలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పినట్లుగా పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చెసి నిర్మాణం చేస్తున్నామని తెలిపారు.. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందనీ తెలిపారు..

మంజూరైన లబ్ధిదారులు సొంత ఇంటి కల నెరవేరబోతున్నందుకు సంతోషంగా ఇంటి నిర్మాణాలు చేపట్టారని అన్నారు.ఇందిరమ్మ ఇల్లు పథకం పేదోడికి గొప్ప వరం లాంటిదనీ ఇల్లు లేని వారికి ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. లబ్ధిదారులు అందరు త్వరగా ఇంటి నిర్మాణం చేపట్టి స్వంత ఇంటి కల సాకారం చేసుకోవాలని పిలుపునిచ్చారు...

**- లబ్ధిదారులు మాట్లాడుతూ** గతంలో ఇందిరమ్మ కాలంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, గత పది సంవత్సరాల్లో గత ప్రభుత్వం డబులు బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని ఒక్క ఇల్లు కూడా కట్టి ఇవ్వలేదని వాపోయారు..

మళ్లీ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషితో నేడు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు...ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంతో సొంత ఇల్లు ఉందన్న సంతృప్తి కలుగుతోందన్నారు.

# బీజేపీ కార్యవర్గ సమావేశం



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) బీజేపీ మండల అధ్యక్షుడు భూక్యా రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి బండారు నరేష్ బాబు హాజరై వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో బీజేపీ పార్టీ బలోపేతానికి చేయవలసిన కార్యక్రమాల గురించి వివరించారు నరేంద్ర మోడీ పదకొండ సంవత్సరాల పాల గురించి ప్రజలకు తెలిసే విధంగా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన సందర్భంగా త్రివిధ దళాలకు మద్దతు తెలిపారు కాంగ్రెస్ , టిఆర్ఎస్ అరాచక పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు భూక్యా శ్రీను ,నిమ్మటూరు రామారావు మరియు యు మోర్చా అధ్యక్షులు గుగులోతు రాంబాబు, గిరిజన మోర్చా అధ్యక్షులు భుక్య రవి , భూక్యా చరణ్ , గూగులోత్ బాబులాల్,భూక్యా రమేష్ ,కిషన్ , నరేష్ తదితరులు పాల్గొన్నారు

# మీనాక్షి నటరాజన్ తో ఆది కీలక చర్చలు

- టీపీసీసీ సమీక్షలో ఆది శ్రీనివాస్ హాజరు





వేములవాడ,(ప్రశ్న న్యూస్) హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో శుక్రవారం జరిగిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సమీక్ష సమావేశం ఘనంగా జరిగింది.ఈ సమీక్ష సమావేశానికి ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ సలహా కమిటీ సభ్యులు, మాజీ మంత్రి తుర్లపాటి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్చార్జిలు, పలు కార్పొరేషన్ చైర్మన్లు, ప్రముఖ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు.సమీక్ష అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ను ప్రత్యేకంగా మర్యాదపూర్వకంగా కలసి పలు ముఖ్య అంశాలపై చర్చించారు.తెలంగాణ రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చ జరిగినట్టు సమాచారం.



## బక్రీద్ పండుకు
# సిఐ సూచనలు.

శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తి వన్ టౌన్ పోలీస్ స్టేషనులో సీఐ గోపి మత పెద్దలతో సమావేశం నిర్వహించారు బక్రీద్ పండుగ సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణ ముస్లిం మత పెద్దలను మరియు ప్రజలందరూ కలిసి మెలిసి శాంతియుతంగా పండుగను చేసుకోవాలని పిలుపునిచ్చారు. బిజెపి, ఆర్ఎస్ఎస్, బజరంగ్దళ్, వి హెచ్ పి కి చెందిన పెద్దలను స్టేషన్ కు పిలిపించి కమిటీ మీటింగ్ నిర్వహించడం జరిగింది.

## 11 లక్షల రూపాయలతో కాప్రా ఈద్గా ఫ్లోరింగ్ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా (ప్రశ్న న్యూస్ )కాప్రా డివిజన్ పరిధిలోని ఈద్గాకు 11 లక్షల రూపాయల నిధులతో ఫ్లోరింగ్ పనులు పూర్తి కావడంతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది అని ఎలాంటి ఇబ్బందులు జరగకుండా సంబంధిత అధికారులకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. బక్రీద్ పండుగను సంతోషంగా జరుపుకోవాలి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి ఈద్గా కమిటీ అధ్యక్షుడు మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు బద్రుద్దిన్ బిఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్,ఏఎస్ రావ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి ,మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు తీర్చడానికి ప్రజా దర్బార్ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) ప్రజల నుంచి వినతల స్వీకరణ శ్రీకాళహస్తి పట్టణం పి ఆర్ అతిథి గృహం నందు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి మంచి స్పందన రావడంతో వినతులను స్వీకరించారు బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నా వద్దకు వచ్చిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతానని, సదరు సమస్యలను సంబందించిన అధికారులకు పంపడం జరిగిందని అర్జీదారునికి చరవాణి ద్వారా వారి సమస్య ఏ దశలో ఉందో తెలుపుతారని తెలిపారు

## రెవెన్యూ సదస్సుల్లో పాల్గొన్న తహసీల్దార్

### -వారసత్వం పట్టా, భూ రికార్డులో తప్పులు సవరణ,మిస్సింగ్ సర్వే నెంబర్



జగిత్యాల(ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం రైతులకు ఎంతో ఉపయోగకరంగా తయారయింది. జగిత్యాల జిల్లా తాటిపల్లి గ్రామములో జరిగిన రెవెన్యూ సదస్సుల్లో రూరల్ తహసీల్దార్ శ్రీనివాస్ గిర్దావర్లు భూమయ్య, షేమ్ షోద్దీన్ ఫాల్గొన్నారు. ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. మిస్సింగ్ సర్వే నెంబర్, వారసత్వం పట్టా, రికార్డులో తప్పులు సవరణ, తదితర భూ సమస్యల పరిష్కరించేందుకు ప్రభుత్వం తీసుకున్న కొత్త చట్టం భూభారతి ద్వారా రైతులకు మేలు జరిగేందుకు రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి రెవెన్యూ అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ తహసీల్దార్ శ్రీనివాస్, గిర్దావర్లు భూమయ్య, షేమ్ షోద్దీన్, సీనియర్ సహాయకులు గంగారాం, జూనియర్ సహాయకులు నిరంజన్, శ్రీనివాస్, జయ, సుజాత, రాజేందర్ ఫాల్గొన్నారు.

## కాపు ఆత్మీయ కలయిక



కూకట్ పల్లి(ప్రశ్న న్యూస్) కే పి హెచ్ బి కాలనీ 9 వ ఫేస్ లో గల ప్రెస్ కార్యాలయంలో గ్రేటర్ హైదరాబాద్ కాపు సంఘం అధ్యక్షులు బచ్చు రాజేశ్వర్ రావు (రాజా) బచ్చు మల్లి ఆధ్వర్యంలో కాపు ఆత్మీయ కలయిక ను నిర్వహించారు. ఇందులో భాగంగా సంఘం అభివృద్ధి తీసుకోవలసిన చర్యలు పై చర్చించారు. పలువురు పాలు విధాలుగా ఇచ్చిన సూచనలు దృష్టిలో ఉంచుకొని ఈ నెల 23న సమావేశానికి అందరం కలిసి సమావేశం ఐయి సూచనలు పై నిర్ణయం తీసుకుందాం అని పెద్దలు వివరించారు. సమావేశంలో పెద్దలు భగవాన్, నారాయణ రావు, నరేన్, కొత్తపల్లి సుబ్బారావు, సత్యనారాయణ రావు, కొల్లా శంకర్, ప్రసాద్, యువ నాయకులు బచ్చు మల్లి, వల వల నాయుడు, సుభాష్, సుబ్బారావు, తుమ్మల మోహన్, బాలాజీ, పాపారావు, నాయుడు మురళి, లడ్డు సాయి, ఇస్సు, నారాయణ, సుబ్బు, సుబ్రమణ్యం, గిరి నాయుడు, నిమ్మకాయల నాయుడు మరియు మహిళా మణులు గాలి అనిత, ఏళ్ల శిరీష తదితరులు పాల్గొన్నారు.

# ముదిరిన ప్రాగ వర్సెస్ ముత్యాల పంచాయతీ

### రాణాకు చేరిన ప్రాగా లొల్లి,

### రెవిన్యూ,పోలీసులకు తప్పని చిక్కులు

### కులం పేరుతో దూషించారని బోయిన్ పల్లి పోలీసులకు ఫిర్యాదు

### 35,36 సర్వేలో 18 ఎకరాల భూమిని గంటలో సర్వే పూర్తి చేసిన ఘనత బాలానగర్ రెవెన్యూ అధికారులదేనంటున్న ప్రేమ్ కుమార్





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) ప్రాగా ఆఫీసర్స్ హౌసింగ్ కో ఆపరేటివ్ సొసైటీ వివాదం కొత్త మలుపు తిరిగింది. హైకోర్టు ఆదేశాల మేరకు నిన్న ప్రాగ హౌసింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ రెవెన్యూ పోలీసు అధికారుల సహకారంతో సర్వే నెంబర్ 35,36లో సర్వే చేపట్టారు.సర్వేకు సంబంధించిన నోటీసులు తమకు కూడా రిజిస్టర్ పోస్టు ద్వారా అందినట్లు ముత్యాల ప్రేమ్ కుమార్ తెలిపారు. నోటీసులు వచ్చిన అనంతరం ఈనెల 5వ తేదీన రెవెన్యూ అధికారులు భూమిని కొలిచేందుకు వచ్చిన నేపథ్యంలో నోటీసులు అందిన తాము కూడా సర్వేలో పాల్గొనేందుకు వెళుతున్న క్రమంలో ప్రాగా ఆఫీసర్స్ హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీ సభ్యులు, సొసైటీలో ఉండే వాచ్ మెన్ సత్యనారాయణ అసభ్య పదజాలంతో దూషిస్తూ తమపై దాడి చేసేందుకు ప్రయత్నించాడని ప్రేమ్ కుమార్ ఆరోపించారు. "కులం పేరు"తో దూషించడమే కాకుండా తమపై దాడికి పాల్పడేందుకు యత్నించిన సత్యనారాయణ పై బోయిన్ పల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు.1923 రెవెన్యూ చట్టం ప్రకారం ఆ భూమికి అనుకుని నలువైపులా ఉన్న భూ యజమానులకు నోటీసులు జారీ చేసి వాళ్లు కూడా సర్వే పంచనామాలో పాల్గొనాలని రెవెన్యూ చట్టంలో పొందుపరిచిన విషయం విధితమే.కానీ తమకు రిజిస్టర్ పోస్టు ద్వారా సమాచారం అందింది తప్ప భూభాగంలోకి వెళ్లేందుకు ప్రయత్నించిన క్రమంలో మూకుమ్మడిగా సొసైటీ సభ్యులతో పాటు కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు కూడా దుర్భాషలాడుతూ దాడికి పాల్పడేందుకు యత్నించారని తెలిపారు. అదేగాక పంచనామా చేస్తున్న సమయంలో సంబంధిత బాలానగర్ రెవెన్యూ సర్వే అధికారి అన్నపూర్ణ సంఘటన స్థలంలో లేకపోవడం,ఈ వ్యవహారానికి కారణం రెవెన్యూ అధికారులే అంటూ ఆరోపణలు గుప్పించారు. ఇటీవల జరుగుతున్న పరిణామాలపై బోయిన్ పల్లి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశామని తదనంతరం న్యాయస్థానంలో సంబంధిత రెవెన్యూ అధికారులపై సొసైటీ సభ్యులపై న్యాయ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.మూడు తరాలకు చెందిన తమ కుటుంబాలు ఇదే భూమిలో వ్యవసాయం చేస్తూ జీవనం సాగించారని భూ యాజమాన్య హక్కు తమకే ఉందని ప్రేమ్ కుమార్ చెప్పారు.సర్వేనెంబర్ 35,36 లో దాదాపు 33 ఎకరాల 20 గుంటల భూమి వివాదంలోనే కొనసాగుతున్నట్లు వెల్లడించారు.33 ఎకరాల భూమి గత కొన్ని సంవత్సరాలుగా వివాదంలోనే ఉన్నది,వివాదంలో ఉన్న భూమి ప్రాగా ఆఫీసర్స్ హౌసింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ 1984లో 18 ఎకరాల 12 గుంటలు కొనుగోలు చేసినట్లు వాళ్ళు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని ప్రేమ్ కుమార్ తెలిపారు.మొదటి నుండి వివాదంలో ఉన్న 33 ఎకరాల భూమి విషయంలో ప్రాగా ఆఫీసర్స్ హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీ సభ్యులు రాద్ధాంతం చేయడం మానుకోవాలని హితవు పలికారు.ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని,తమకు న్యాయం జరగని పక్షంలో రెవెన్యూ,ప్రాగా ఆఫీసర్స్ హౌసింగ్ సొసైటీ వాళ్లను న్యాయస్థానంలోనే ఎదుర్కొంటామని అన్నారు.

**బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు:** ఓల్డ్ బోయిన్ పల్లిలో సర్వే నెంబర్ 35,36 లో 33:23 గుంటల స్థలం వివాదంలో ఉన్న విషయం అందరికి తెలిసిందే!ఈ భూవివాదం నిన్న మొన్నటిది కాదని గత ఐదు దశాబ్దాలుగా పలువురు పోరాటం చేస్తున్నారని ముత్యాల ప్రేమ్ కుమార్ తెలిపారు.అలాగే ఈ సర్వే నెంబర్ లో ముత్యాల కుటుంబానికి చెందిన 5:20 గుంటల స్థలం ఉంది, అందుకనే బాలానగర్ రెవెన్యూ అధికారులు రిజిస్టర్ పోస్టు ద్వారా నోటిసులు ఇచ్చారు.ఈ నేల 5 వ తేదీన 35,36 లో సర్వే జరుగుతుంది కాబట్టి మీరు కూడా సర్వేలో పాల్గొన్నాలని చేపట్టడంతో మొన్న ఉదయం ఆ భూమి లోపలికి వెళ్తున్న సమయంలో ప్రాగా హౌసింగ్ కో-అపరేటివ్ సొసైటీ కి సభ్యులుతో పాటు వాచ్ మెన్ కలిసి అసభ్య పదజాలంతో దూషించడం, పైపైకి కొట్టడానికి వచ్చారని బోయిన్ పల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ప్రేమ్ కుమార్ విలేకరులతో పంచుకున్నారు.

**మోహన్ రెడ్డి వివరణ:** ప్రాగా హౌసింగ్ కో-అపరేటివ్ సొసైటీ 1984లో సర్వే నెంబర్ 35 36 లో ఉన్న 18 ఎకరాల భూమిని సొసైటీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకుంది.ఈ నేపథ్యంలో ఎనిమిది ఎకరాల భూమి అన్యాక్రాంతం అయిన విషయం అందరికి తెలిసిందే! కానీ గత నాలుగు దశాబ్దాలుగా పోరాటానికి ఎనిమిది ఎకరాల భూమినే కొల్పోయాము.ఇలానే ఉంటే మిగిలిన పది ఎకరాల భూమి కూడా అన్యాక్రాంతం అవుతుందని,అలాగే ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన సూచనలతో బాలానగర్ రెవెన్యూ అధికారులు, బోయిన్ పల్లి పోలీసుల సమక్షంలో మిగిలిన భూమిని మాత్రమే సర్వే చేయించాము తప్ప, ఇతరులకు చెందిన భూముల్లో సర్వే జరగలేదు, అదిగాక పక్క వాళ్ళ స్థలం మాకు అక్కర్లేదు అని ముక్తకంఠంతో "ప్రజా ప్రశ్న" విలేకరి ఫోన్లో అడిగిన ప్రశ్నకు జవాబు ఇచ్చిన అధ్యక్షుడు మోహన్ రెడ్డి.అనవసరమైన తగాదాలు పెట్టి సొసైటీ ని ఇబ్బందులకు గురి చేయ్యదని తెలిపారు.

## పిల్లల కోసం పెద్దల ఆరాటం

# స్కూల్స్ ఫీజుల మోత పై పోరాటం





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు నియంత్రించాలని, చట్టవిరుద్ధంగా సాగుతున్న పుస్తకాలు,యూనిఫాంల అమ్మకాలను నిషేధించాలని, విద్యాహక్కు చట్టం అమలయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేస్తూ బాలల హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ జి.భాగ్యలక్ష్మి,జిల్లా సెక్రటరీ సిహెచ్.లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ ప్రవీణ్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ను ఆయన నివాసంలో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 60 శాతం మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్నారని, ఇందులో మెజారిటీ పేదకుటుంబాలలోని వారే ఉన్నారని ప్రతి ఏడాది ప్రైవేట్ స్కూల్స్ ఫీజులు విచ్చలవిడిగా పెంచడం వలన తల్లిదండ్రులు ఆ భారం భరించలేకపోతున్నారు. అలాగే ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా స్కూల్స్ లో పుస్తకాలు,యూనిఫాంలు అమ్మడాన్ని నిషేధించాలని, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ఏ,విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ స్కూల్స్ లో 25 శాతం వెనకబడిన వర్గాలకు సీట్లు కేటాయించాలని, ప్రైవేట్ స్కూల్స్ పై ఫిర్యాదులను పరిష్కరించేందుకు సమర్ధవంతమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు.అలాగే నిన్న బోర్డు కార్యాలయంలో సమావేశం అయిన ఎమ్మెల్యే, హెచ్ఎండిఏ, సిఇవో. ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కంటోన్మెంట్ నియోజకవర్గంలోని రామన్నకుంట చెరువు, తిరుమలగిరి చెరువుల అభివృద్ధికి సంబంధించి కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో బోర్డు అధికారులతో హెచ్ఎండిఏ అధికారులతో ఎమ్మెల్యే శ్రీగణేష్ సమన్వయ సమావేశం నిర్వహించామన్నారు. నియోజకవర్గంలోని రామన్నకుంట తిరుమలగిరి చెరువును అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని హెచ్ఎండిఏ అధికారులు ఇప్పటికే చెరువులను పరిశీలించారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ చెరువుల అభివృద్ధి కోసం ప్రాజెక్ట్ రిపోర్ట్ లు కూడా సిద్ధం అయ్యాయని టెండర్లు కూడా పిలవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని, కాని అందుకోసం బోర్డు నుంచి ఎన్ ఓసి కావల్సిన నేపథ్యంలో నిన్న హెచ్ఎండిఏ ఛీఫ్ ఇంజనీర్ రవీంద్, ఈఈ హరికృష్ణ ఎమ్మెల్యే శ్రీగణేష్ కంటోన్మెంట్ బోర్డు సిఇవో తో చర్చించారు. కంటోన్మెంట్ నియోజకవర్గం మీద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ నిధులు కేటియిస్తూ, అధికారులకు ఆదేశాలిస్తూ అభివృద్ధికి సహకరిస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే ఆయనకు కృతజ్ఞతలు తెలియచేశారు.

## మేడ్చల్ నియోజకవర్గంలో ఇందిరామ్మ ఇండ్లకు శంకుస్థాపన



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొల్తూర్ గ్రామంలో 30 ఇండ్లకు, లాల్ గడి మలక్పేట్ లో 32 ఇళ్ళకు ముగ్గులు పోసి శంకుస్థాపన చేశారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బోమ్మలపల్లి నర్సింహులు యాదవ్ అద్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహులు యాదవ్ మాట్లాడుతూ పేదల సొంత ఇంటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇండ్లు రాణి వారు ఎవరు నిరుత్సాహ పడవద్దని, ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట్ మండల కాంగ్రెస్ అద్యక్షుడు యాష్కీ శంకర్ రెడ్డి మున్సిపల్ నాయకులు మంద శ్రీనివాస్ రెడ్డి, నల్ల శిల్పా యాదగిరి, పిడి మూర్తి,యంపిడివో గీతారెడ్డి, అఖిలేష్ రెడ్డి, అనంత రెడ్డి, జైపాల్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గుండ్ల పోచంపల్లి లో బడిబాట



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని గుండ్ల పోచంపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు బడిబాటను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ వార్డు మాజీ కౌన్సిలర్, బి ఆర్ ఎస్ సీనియర్ నేత అమరం హేమంత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు కూడా పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలో చదివితేనే ఉన్నత స్థాయికి వెలుతామనేది భ్రమ మాత్రమేనని, ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు కూడా ఉన్నత స్థానంలో ఉన్నారని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో కూడా మెరుగైన వసతులు కల్పించారని, ప్రభుత్వ పాఠశాలలో క్వాలిఫై టీచర్లు ఉన్నందున పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని, ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మాజీ కౌన్సిలర్ అమరం హేమంత్ రెడ్డి కోరారు. అనంతరం విద్యార్థులు పాఠశాల టీచర్లు గుండ్ల పోచంపల్లి లో వీధి వీధికి తిరిగి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## మైత్రీ మూవీ మేకర్స్ '8 వసంతాలు' నుంచి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్



టాలీవుడ్ యువ దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం '8 వసంతాలు'. దాదాపు 7 సంవత్సరాల తర్వాత మెగాఫోన్ పట్టిన ఈ దర్శకుడు ప్రస్తుతం లేడీ ఓరియెంటెడ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. '8 వసంతాలు'సినిమాను టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై రవి శంకర్ నిర్మిస్తుండగా.. ఈ సినిమాలో మ్యాడ్ చిత్రంతో గుర్తింపు తెచ్చుకున్న అనంతిక సనిల్ కుమార్ లీడ్ రోల్‌లో నటిస్తుంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసిన చిత్రయూనిట్ తాజాగా మరో అప్‌డేట్‌ను పంచుకుంది.ఈ సినిమా నుంచి 2వ టీజర్‌ను విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ వెల్లడించింది. జూన్ 7న మధ్యాహ్నం 3:33 గంటలకు ఈ మూవీ నుంచి రెండవ టీజర్‌ను పంచుకోబోతున్నట్లు మైత్రీ ప్రకటించింది.

ఇక ఈ సినిమాను జూన్ 20న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ చిత్రంలో అనంతిక సనీల్ కుమార్ శుద్ధి అయోధ్య అనే మార్షల్ ఆర్ట్స్ యోధురాలిగా కనిపించబోతుంది.

ఇక ఈ సినిమా కథ విషయానికి వస్తే.. 365 రోజులని అంకెలతో కొలిస్తే ఒక సంవత్సరం అదే అనుభవాలతో కొలిస్తే ఒక వసంతం. 8 వసంతాలు అంటే '8 స్ప్రింగ్స్' ఇది 8 సంవత్సరాల కాలంలో కాలక్రమానుసారంగా సాగే కథనం, ఒక అందమైన యువతి జీవితంలోని ఒడిదుడుకులు, ఆసక్తికరమైన ప్రయాణాన్ని ఎక్స్ ప్లోర్ చేయనుంది.



## అమ్మ నిజంగా దేవకన్యనే..!

'జగదేకవీరుడు అతిలోక సుందరి' చిత్రం ఇటీవలే రీరిలీజ్ అయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా తన తల్లి, దివంగత శ్రీదేవిని గుర్తుచేసుకుంటూ ఆమెకు నివాళిగా జాన్వీకపూర్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ పెట్టింది. 'జగదేకవీరుడు అతిలోక సుందరి' పోస్టర్స్ ముద్రించిన డెనిమ్ జాకెట్‌ను ధరించి..ఆ ఫొటోలను ఇన్‌స్టాలో షేర్ చేసింది. 'కొద్దిరోజుల క్రితమే రీరిలీజ్ వెర్షన్‌ను చూశాను. అద్భుతంగా అనిపించింది. అమ్మను చూస్తుంటే నిజంగా దేవకన్యలా అనిపించింది. తన ముద్దుముద్దు మాటలు, చేష్టలు అబ్బురపరిచాయి. చిరంజీవిగారి కామెడీ హైలైట్. ఇంత గొప్ప చిత్రాన్ని అందించిన దర్శకులు రాఘవేంద్రరావుగారి విజన్‌కు హ్యాట్సాఫ్' అని రాసుకొచ్చింది. ఈ పోస్ట్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ప్రస్తుతం జాన్వీకపూర్ తెలుగులో 'పెద్ది' చిత్రంలో నటిస్తున్నది.

## బ్లాక్ బస్టర్ దర్శకులకు ఏమవుతోంది



సినిమా ఫలితాలు ఎవరి చేతిలోనూ ఉండవు, నిజమే. కొన్నిసార్లు బాగా తీసినవి కూడా బాక్సాఫీస్ దగ్గర ఫెయిలవుతాయి. కానీ ప్రేక్షకులు వాటిని గుర్తించి గౌరవిస్తారు. ఉదాహరణకు ఖలేజాని చెప్పుకోవచ్చు. కానీ తీసికట్టు కంటెంట్ తో వస్తే మాత్రం ఆడియన్స్ ఎంత నిర్దయగా ఉంటారో చెప్పాల్సిన అవసరం లేదు. ఒకప్పుడు ఇండస్ట్రీని షేక్ చేసిన బ్లాక్ బస్టర్స్ ఇచ్చిన కల్ట్ దర్శకులు ఇప్పుడు షో మధ్యలోనే లేచి వెళ్లిపోయే స్థాయికి దిగిపోయారంటే దీన్ని ఎలా అర్థం చేసుకోవాలి. నిన్న విడుదలైన థగ్ లైఫ్ మీద యునానిమస్ నెగటివ్ టాక్ కనిపిస్తోంది. కనీసం పర్వాలేదని చెబుతున్న బ్యాచ్ సోషల్ మీడియాలోనూ కనిపించలేదు.

కేవలం కాంబినేషన్ క్రేజ్ మీద బిజినెస్ చేసి, లెక్కలేనంత ఖర్చుతో ప్రమోషన్లు చేసి తీరా థియేటర్లో కూర్చున్న తర్వాత దర్శకుడు మణిరత్నం చూపించిన నీరసం అంతా ఇంతా కాదు. దళపతి, నాయకుడు, రోజా, బొంబాయి తీసింది ఈయనేనా అని ఎవరికైనా సందేహం రాకపోతే ఒట్టు. జెంటిల్ మెన్, భారతీయుడు, ఒకే ఒక్కడు, ప్రేమికుడు లాంటి కల్ట్ క్లాసిక్స్ ఇచ్చిన ఇండియన్ స్పిల్ బర్గ్ శంకర్ వరసగా ఇండియన్ 2, గేమ్ ఛేంజర్ రూపంలో మర్చిపోలేని పీడకలలను కానుకగా ఇచ్చారు. పాటలకు, ఫైట్లకు వందల కోట్లు ఖర్చు పెట్టించినా దానికి తగ్గ అవుట్ పుట్ కనీసం సగం కూడా ఇవ్వలేకపోతున్నారు. ఇక మురుగదాస్ ది కూడా ఇదే కథ. గజిని, తుపాకీ లాంటి అల్టిమేట్ మూవీస్ ఇచ్చిన ఇతనా సల్మాన్ ఖాన్ సికందర్ తీసిందని అనుకోని వాళ్ళు లేరు. అంతకు ముందు రజనీకాంత్ పిలిచి దర్బార్ ఇచ్చినా దాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోలేకపోయారు. ఇప్పుడాయన చివరి ఆశ శివ కార్తికేయన్ మదరాసినే. కోలీవుడ్ లో బలమైన ప్రభావం చూపించిన ఇలాంటి దర్శకులు ఇంత నాసిరకంగా దిగిపోవడం ఫ్యాన్స్ జీర్ణించుకోలేకపోతున్నారు.

# తొలి రోజే నెగెటివ్ టాక్..

## థగ్ లైఫ్ ఫస్ట్ డే కలెక్షన్స్ ఎంత ?




భారీ అంచనాల నడుమ విడుదలైన చిత్రం థగ్ లైఫ్. కమల్ హాసన్, మణిరత్నం కాంబోలో రూపొందిన ఈ చిత్రం మంచి విజయం సాధిస్తుందని అందరు అనుకున్నారు. చాలాయేళ్ల తర్వాత కమల్ హాసన్ విక్రమ్ తో విజయం అందుకున్నాడు. ఆ ఊపులో థగ్ లైఫ్ చిత్రం వచ్చింది కాబట్టి ఈ మూవీ కూడా కొత్త రికార్డ్స్ క్రియేట్ చేస్తుందీ అనుకున్నారు. కానీ ఆ క్రేజ్ మొత్తం తుస్సుమంది. థగ్ లైఫ్ బాక్సాఫీస్ ను కొల్లగొట్టడం కాదు కదా.. కనీసం కలెక్షన్స్ కూడా సాధించే పరిస్థితి లేదు. థగ్ లైఫ్ లో అంత స్టార్ కాస్ట్ ఉన్నా..తొలి రోజు కేవలం 18 కోట్లు మాత్రమే వసూలు చేసింది. అంటే మౌత్ టాక్, రివ్యూస్ ఇంపాక్ట్ సినిమాలపై ఏ రేంజ్ లో ఉంటుందో ఈ మూవీ మరోసారి నిరూపించింది. శంకర్ దర్శకత్వంలో వచ్చిన -భారతీయుడు 2- ఫస్ట్ డే రూ.25కోట్లు వసూలు చేయగా, -థగ్ లైఫ్%-% రూ.18కోట్లకే పరిమితమయ్యింది. అయితే ఈ మూవీ ఆడితే శని, ఆదివారం వరకే, ఆ తర్వాత నిలబడటం కష్టమనే చెప్పాలి. మిశ్రమ స్పందన అందుకున్న -థగ్ లైఫ్- చిత్రం ప్రపంచ వ్యాప్తంగా ఫస్ట్ డే రూ.18 కోట్లు వసూలు చేయగా, ఇందులో రూ.15.4 కోట్లు తమిళనాడులో, రూ.1.5కోట్లు తెలుగులో, నార్త్ లో పది లక్షల వరకు మాత్రమే రాబట్టింది. మలయాళంలోనూ పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. ఇక ఓవర్సీస్‌లో కోటికిపైగా వచ్చినట్టు తెలుస్తుంది. కర్ణాటకలో అయితే సినిమా విడుదలే కాలేదు. గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాగా రాజ్‌కమల్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్, రెడ్ జెయింట్ బ్యానర్లు ఈ మూవీని సంయుక్తంగా నిర్మించాయి. కమల్ హాసన్, ఆర్ మహేంద్రన్, మణిరత్నం, శివ అనంత్ నిర్మించారు.

చిత్రంలో భారీ తారాగణం నటించడం, టాప్ టెక్నీషియన్లు, వీఎఫ్ఎక్స్, ప్రత్యేకమైన లోకేషన్లలో షూటింగ్, యాక్షన్ సీన్లు, ప్రమోషన్ల కారణంగా భారీగానే ఖర్చు చేశారు. సినిమా థియేటర్స్‌లోకి వచ్చే సరికి దాదాపు రూ.220 కోట్లు ఖర్చు అయ్యిందని విశ్లేషకులు అంటున్నారు. సినిమా చాలా స్లోగా ఉండటం, రెహ్మాన్ సంగీతం ఏమాత్రం ఆకట్టుకునేలా లేకపోవడం , శింబుని సరిగ్గా వాడుకోకపోవడం, త్రిష పాత్ర కూడా పెద్ద ఎఫెక్టివ్‌గా లేకపోవడం మూవీకి మైనస్ అయింది. సినిమాకి అంతో ఇంతో ఇంటర్వెల్ ట్విస్ట్, క్లైమాక్స్ మాత్రమే బలంగా నిలిచాయి.

## నువ్వు నిజంగా లక్కీవయ్యా దుల్కర్



తండ్రి మమ్ముట్టిలా వేగంగా సినిమాలు చేయకపోయినా ఎంపిక విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటున్న దుల్కర్ సల్మాన్ దానికి తగ్గట్టే గొప్ప ఫలితాలు అందుకుంటున్నాడు. తెలుగులో చేసిన మహానటి, సీతారామం, లక్కీ భాస్కర్ లే అందుకు ఉదాహరణగా చెప్పొచ్చు. ప్రస్తుతం దగ్గుబాటి రానా నిర్మాణంలో ఉన్న కాంతా మీద ఇన్ సైడ్ టాక్స్ చాలా పాజిటివ్ గా ఉన్నాయి. అయితే హఠాత్తుగా దుల్కర్ ని లక్కీ అనేందుకు కారణాలున్నాయి. ఇవాళ విడుదలైన థగ్ లైఫ్ మీద ఎలాంటి టాక్ నడుస్తోందో చూస్తున్నాం. డివైడ్ వచ్చినా ఏదో అనుకోవచ్చు కానీ అత్యధిక శాతం స్పందనలు ప్రతికూలంగా ఉన్నాయి. స్క్రిప్ట్ రాసుకున్న స్టేజిలో శింబు కన్నా ముందు మణిరత్నం ఎంచుకున్న ఆర్టిస్ట్ దుల్కర్ సల్మానే. అప్పట్లో మీడియా అనౌన్స్ మెంట్ కూడా ఇచ్చారు. అదే సమయంలో లక్కీ భాస్కర్ ఒప్పుకున్న దుల్కర్ థగ్ లైఫ్ కు సరిపడా డేట్లు ఇవ్వలేని నిస్సహాయతతో నో చెప్పేసాడు. కానీ మల్లువుడ్ టాక్ ప్రకారం ఆ పాత్రలో బలం లేదని తెలిసే తప్పుకున్నాడని అంటారు. ఎలాగూ మణిరత్నం డైరెక్షన్లో నటించే అదృష్టం ఓకే బంగారంతో తీరిపోయింది కాబట్టి మళ్ళీ నెరవేర్చుకునే ఉద్దేశం లేదు. దీంతో అన్ని కోణాల్లో అలోచించి థగ్ లైఫ్ ని దుల్కర్ సల్మాన్ స్కిప్ కొట్టడం చాలా మంచిదయ్యిందని ఫ్యాన్స్ ఫీలవుతున్నారు. ఎందుకంటే శింబు క్యారెక్టర్ ని తీర్చిదిద్దిన విధానం ఏ మాత్రం పండలేదు సరికదా దానికిచ్చిన నెగటివ్ ట్విస్ట్ తెరమీద పేలలేదు. పైగా హీరోయిన్ లేకుండా త్రిష పాత్రతో ముడిపెట్టడం ఫ్యామిలీ ప్రేక్షకులు ఏ మాత్రం జీర్ణించుకునేలా లేదు. ఒకవేళ చేసి ఉంటే దీని వల్ల దుల్కర్ కు వచ్చే నష్టమే తప్ప లాభం లేదు. అందుకే స్మూత్ గా మిస్ చేసుకున్నాడు.

## ఓటీటీలోకి వచ్చేసిన రజనీకాంత్ 'లాల్ సలామ్'

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రధాన పాత్రలో నటించిన లాల్ సలామ్ చిత్రం ఎట్టకేలకు ఓటీటీలోకి వచ్చేసింది. ప్రస్తుతం ఈ సినిమా ఓటీటీ వేదిక అయిన %ాబఅ చీఞ% ప్లాట్‌ఫామ్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. గతేడాది ఫిబ్రవరి 09న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం థియేటర్లలో ఆశించినంత విజయం అందుకోలేకపోయింది.

అయితే ఈ సినిమా విడుదలైన దాదాపు ఏడాది తర్వాత ఓటీటీలోకి వచ్చేసింది. థియేటర్‌లో కట్ వెర్షన్‌ని విడుదల చేయగా.. ఓటీటీలో మాత్రం ఎక్స్‌టెండెడ్ వెర్షన్‌ని విడుదల చేసినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఐశ్వర్య రజినీకాంత్ దర్శకత్వం వహించిన ఈ మూవీలో విష్ణు విశాల్, విక్రాంత్ ఇతర లీడ్ రోల్స్‌లో నటించారు. ఇండియన్ మాజీ దిగ్గజ క్రికెటర్ కపిల్ దేవ్ ఈ సినిమాలో కీలక పాత్రలో నటించాడు.కథ విషయానికి వస్తే.. 1990 బ్యాక్‌డ్రాప్‌లో ఈ స్టోరీ ఉంటుంది. కసుమూరు అనే గ్రామంలో హిందూ, ముస్లింలు ఎంతో ఐకమత్యంగా కలిసిమెలిసి ఉంటారు. ఈ ఊరిలో ఒకరైన మొయిద్దీన్ (రజనీకాంత్) కసుమూరు నుంచి ముంబయికి వలస వెళ్లి, అక్కడ అంచలంచెలుగా ఎదిగి ఓ గొప్ప వ్యాపారవేత్తగా మారతాడు. అయితే తన ఏకైక కుమారుడు షంషుద్దీన్ (విక్రాంత్) ను ఓ గొప్ప క్రికెటర్‌గా చూడాలన్నది మొయిద్దీన్ కల. అయితే, మొయిద్దీన్ గ్రామం వదిలి వెళ్ళిన తర్వాత, కొందరు రాజకీయ నాయకులు వారి అవసరాలు కోసం ప్రజలు మధ్య మత అలజడులను సృష్టిస్తారు. ఈ క్రమంలోనే కనుమూరులో త్రీస్టార్, ఎంసీసీ రెండు క్రికెట్ జట్ల మధ్య జరిగే మ్యాచ్ కూడా మతం రంగు పులుముకుంటుంది. ఒకరోజు ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్ జరుగుతుండగా, పెద్ద గొడవ జరుగుతుంది. ఈ ఘర్షణలోనే గురు అలియాస్ గురునాథం (విష్ణు విశాల్) షంషుద్దీన్ చేతిని నరికేస్తాడు. అయితే అసలు క్రికెట్‌లో జరిగిన ఆ గొడవకు కారణమేమిటి? షంషుద్దీన్ చేయి నరికేసేంత కోపం గురుకు ఎందుకొచ్చింది?తన కొడుకు చేయి నరికిన గురుపై మొయిద్దీన్ ఎలా స్పందించాడు? గ్రామంలో జరిగే జాతరకు, ఈ మత కల్లోలాల కథకు ఉన్న సంబంధం ఏమిటి? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.



# దరఖాస్తులు ఆహ్వానం



మంథని( ప్రశ్న న్యూస్) తెలంగాణ గిరిజన సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బైపీసీ విభాగంలో 10, ఎంపీసీ విభాగంలో 20 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణత అయిన బాలికలు ఈనెల 16 లోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోగలరని ఆమె తెలిపారు. పూర్తి వివరాలకు 9652267502 సంప్రదించగలరని ఆమె పేర్కొన్నారు.

# నేడు రెడ్డిపల్లి గ్రామంలో బడిబాట గ్రామసభ సమావేశంలో పాల్గొన

**రెడ్డిపల్లి తాజా మాజీ ఉప్ప సర్పంచ్ అశోక్ గౌడ్**




మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం నాడు రెడ్డిపల్లి గ్రామంలో బడిబాట మరియు గ్రామసభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెడ్డిపల్లి తాజా మాజీ ఉపసర్పంచ్ అశోక్ గౌడ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడి ఈడున్న పిల్లలందరూ బడిలోన్నే ఉండాలి అనే నినాదంతోని గ్రామంలో పర్యటించి ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం ఇస్తున్న మౌలిక వసతుల గురించి విద్యార్థులకు గవర్నమెంట్ నుండి అన్ని బెనిఫిట్స్ కూడా ఫ్రీగా ఇవ్వడం జరుగుతుంది. కాబట్టి గ్రామస్తులు అందరు కూడా ఈ ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లల్ని పంపియాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పిహెచ్ఎస్ రెడ్డిపల్లి ప్రధాన ఉపాధ్యాయులు,మరియు ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు ఇతర ఉపాధ్యాయులు, పంచాయతీ సెక్రటరీ రమేష్ ,అంగన్వాడీ టీచర్ హేమలత, ఆశా వర్కర్ జ్యోతి గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పోస్టులు చేయరాదు

**జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) మెదక్ జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం మరియు ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు ఈ రోజు జిల్లా పోలీసు కార్యలయం లో జిల్లా ఎస్పీ వి.శ్రీనివాస రావు ఐపీఎస్ మాట్లాడుతూ రాజకీయంగాను, కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలు అయిన Facebook, Twitter, ఇంస్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయి అని తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. జిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులు గమనిస్తూ ఉండాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది కావున ఈ తరహా నేరలకు పాల్పడే వారిని వెంటనే పట్టుకొని అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. పోలీసులు నిరంతరం 24/7 పరిశీలిస్తుంటారని తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు చేసిన, ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించి చేయాలని ఎస్పీ సూచించారు.

# ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ రాహుల్ రాజ్




మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) నేడు బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ సమాజంలో త్యాగ నిరతిని పెంపొందించడమే బక్రీద్ పండుగ ఉద్దేశమని అన్నారు. దైవ భక్తి, త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందన్నారు బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని చాటిచెపుతోందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవుని పై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు ఈ పండుగను శాంతియుతంగా స్నేహపూర్వక వాతావరణం లో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# అమర జీవి నాగరాజు త్యాగం మరువలేనిది



మంథని( ప్రశ్న న్యూస్) ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ధ్యేయంగా అలుపెరుగని పోరాటం చేసి ప్రాణత్యాగం చేసిన మంథని పట్టణానికి చెందిన అమర జీవి నాగరాజు త్యాగం మరువలేనిదని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎల్లంకి వంశీధర్ పేర్కొన్నారు. శుక్రవారం నాగరాజు 12వ వర్ధంతి సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు నాగరాజు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నల్మాస్ ప్రభాకర్, వారి కుటుంబ సభ్యులు పట్టణంలోని వివిధ హోదాల్లో ఉన్న వైశు ్యలు అధిక సంఖ్యలో పాల్గొని నాగరాజుకు ఘనంగా నివాళులు అర్పించారు

# మోదీ సుపరిపాలనలో అభివృద్ధి పథంలో భారత్..!

# భాజపా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..!!

**- భాజపా పట్టణాధ్యక్షులు : రాపెల్లి శ్రీధర్**

**- వేములవాడలో ప్రధాని మోదీ పాలనపై బీజేపీ నేతల సమీక్ష**





వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణ బీజేపీ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ 11 ఏళ్ల పాలన విజయవంతమైన నేపథ్యంలో శుక్రవారం స్థానిక పద్మశాలి సంఘ భవనంలో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మార్త సత్తయ్య హాజరై, మాట్లాడుతూ "ప్రధాని మోదీ నేతృత్వంలో భారత్ గత 11 ఏళ్లలో అభివృద్ధి పథంలో దిగ్విజయంగా ముందుకు సాగింది. ఎన్నో రంగాలలో దేశాన్ని కొత్త శిఖరాలకు చేర్చారు" అని తెలిపారు. అనంతరం వేములవాడ పట్టణ బీజేపీ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ "ఆయోధ్య రామమందిరం నిర్మాణం,నిరుపేదలకు ఇండ్లు, రేషన్ ద్వారా బియ్యం పంపిణీ, ప్రతి పేదింటి కుటుంబాల కలలను నెరవేర్చే దిశగా అనేక సంక్షేమ పథకాలతో భాజపా కేంద్ర ప్రభుత్వం పని చేస్తోంది" అని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి బీజేపీ కార్యకర్త ఒక చెట్టు నాటి, దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు వివేక్ రెడ్డి, అన్నం నరసయ్య, మహంకాళి శ్రీను, కట్కం శ్రీనివాస్, బిల్ల కృష్ణారి, గుడిసె మనోజ్, జవ్వాజి రాజశేఖర్, కొన్నాల రఘుపతి, నేరెళ్ల సాయి, నామాల శేఖర్, సగ్గు రాహుల్, చిలువేరి బాబు, బుర్ర మనీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి ఆదాయంపై ఉన్న ఆసక్తి ఆదాయాన్నిచ్చే కోడెలపై లేదు

**- తిప్పాపురం గోశాలలోని కోడెల పరిస్థితిపై బీజేపీ మండిపాటు**

**- పరిస్థితిని మెరుగు పరచకపోతే ధర్నా నిర్వహిస్తాం**

**- భాజపా మాజీ జిల్లాధ్యక్షులు : ప్రతాప రామకృష్ణ**





వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణ శాఖ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో, రాజన్న సిరిసిల్ల జిల్లా భాజపా మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ నేతృత్వంలో శుక్రవారం తిప్పాపురం దేవస్థానం గోశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రభుత్వానికి ఆదాయంపై మాత్రమే శ్రద్ధ ఉంది కానీ ఆలయానికి ఆదాయాన్ని ఇచ్చే గోశాలలోని కోడెల సంరక్షణపై నిర్లక్ష్య వైఖరి తేటతెల్లమవుతోంది," అని ఆవేదన వ్యక్తం చేశారు. గోశాలలో పరిస్థితులు విచారకరంగా ఉన్నాయని, చిన్న కోడెలను,పెద్ద కోడెలను ఒకే షెడ్‌లో ఉంచడంతో అనేక ఇబ్బందులు తలెత్తి, కోడెలు మృత్యువాతపడుతున్నాయని అన్నారు. "నిత్యం కోడెలు చనిపోతున్నాయి, వాటికి సరైన ఆహారం, నీరు కూడా అందించడంలేదు," అంటూ మండిపడ్డారు. రామకృష్ణ హెచ్చరిస్తూ, "వచ్చే వారం పదిరోజులలో పరిస్థితులను మెరుగుపరచకపోతే పెద్ద ఎత్తున ధర్నా చేపడతాం," అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లిఖార్జున్, పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి వివేక్ రెడ్డి, పట్టణ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి, శాంతి చర్చలు జరపాలి

**- రౌండ్ టేబుల్ సమావేశంలో వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నేతల డిమాండ్**



కాప్రా (ప్రశ్న న్యూస్ )ఈ నెల 14వ తేదీన హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద జరగబోయే మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపు. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి, మావోయిస్టు పార్టీతో బేషరతుగా శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్ జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అఖిల పక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. శుక్రవారం రోజు, కాప్రా, ఇసియల్ లోని సిపిఐ కార్యాలయంలో ఉమామహేశ్వర్ సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి,సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకురాలు అనురాధ, ఐ.ఎఫ్.టీ.యు. శివబాబు, సిపిఎం జిల్లా సెక్రటరీ సత్యం, రవి, శంకర్, సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ వి.ప్రవీణ్ కుమార్, పిడిఎం చంద్రమౌళి, పిఓడబ్ల్యూ(విముక్తి) పెర్క సునీత, ఇఫ్టూ షేక్ షావలి, బిఎల్ఎఫ్, బి ఎన్ ఆర్ కే ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కామెర్ల ఐలయ్య, తదితర సంఘాలు, పార్టీలకు చెందిన నేతలు హాజరై ప్రసంగించారు. ఆదివాసిల హననం చేసే ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి, కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరపాలని ముక్త కంఠంతో డిమాండ్ చేశారు. గత 17 నెలలుగా జరిగిన కగార్(అంతిమ యుద్ధం) పేరుమీద సుమారు 550 మందిని పొట్టనపెట్టుకున్నారని ఆరోపించారు. ఈదేశ ప్రజలపై పరాయి శత్రు దేశాలపై చేసిన దాడులలో ఎలాగైతే అదునాతనమైన యుద్ధ మందుగుండు సామాగ్రీలతో డ్రోన్లు, యుద్ధ టాంకర్లు, హెలికాప్టర్లు, లక్షలాది మంది భద్రతా బలగాలతో దాడులు చేస్తున్నారో, అదే తరహాలో ఆదివాసులపై, వారికి అండగా నిలిచిన మావోస్టులపై కొనసాగించడాన్ని తీవ్రంగా ఖండించారు. వారిని వెంటాడి, వేటాడి హతమార్చడం భారత రాజ్యాంగ ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధమని, ఇలాంటి చర్యలు ఈదేశ ప్రజల జీవించే హక్కును కాలరాయడమేనని ఎండగట్టారు. ఆదానీ, అంబానీ లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు అటవీ సంపదలు, సహజవనరుల దోపిడీకి ఎర్రతివాచీ పరిచాయాని ఆగ్రహం వ్యక్తం చేసారు. బుద్దిజీవులు, మేదావులు కగార్ దుర్మార్గం గురించి మాట్లాడాల్సిన అవసరాన్ని, సంఘటితంగా కలిసి ఉద్యమించక పోతే భవిష్యత్తులో ఆపరేషన్ కగార్ తర్వాత ఆర్బన్ నక్సలైట్ల ముద్రవేసి, ప్రశ్నించేవారిని, పోరాడేవారని, రాజ్యాంగ బద్ద హక్కుల కొరకు ఉద్యమించేవారిని బీజేపీ జరిపే అమానవీయ హత్యాకాండకు బలికావల్సి ఉంటుందని గుర్తుచేశారు. కగార్ పేరుతో కొనసాగుతున్న హత్యకాండను ఆపాలని హక్కుల నేతలు, పౌర ప్రజాస్వామికవాదులు డిమాండ్ చేస్తూ జరిగిన ఆందోళనలను గురించి తెలియజేశారు. ఆదివాసి ప్రజలపై జరుగుతున్న వరుస మానవ హనన నివారణకు కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపేలా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని నిర్వహించాల్సిన అవసరం గుర్తించారు. అందులో బాగంగా ఈ నెల 14 న హైదరాబాద్ ఇందిరాపార్కులో మహాదర్నా కార్యక్రమాన్ని చేపట్టాలని తీర్మానించారు. ప్రజలు, ప్రజాస్వామిక వాదులు అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో 14 వ తేదీన ఆపరేషన్ కగార్ ను ఎత్తివేసి, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి .దామోదర్ రెడ్డి, శంకర్రావు, తోటపల్లి శంకర్, గద్దర్ అభిమాన సంఘాల అధ్యక్షులు సీఎల్. యాదగిరి, ఏ ఐ వై ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి, సిపిఎం జిల్లా కార్మిక సభ్యులు కోమటి రవి, జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## షర్మిల పర్యటనను విజయవంతం చేద్దాం

# డిసీసీ అధ్యక్షులు బాలగురవం



శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్) ఈనెల 13న పిసిసి అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిల శ్రీకాళహస్తి పర్యటనను విజయవంతం చేయాలని డిసిసి అధ్యక్షులు బాలగురవం పిలుపునిచ్చారు .శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ లో కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిసిసి అధ్యక్షురాలు షర్మిల శ్రీకాళహస్తి పర్యటన ఈనెల 13న ఉన్నట్లు తెలిపారు. పర్యటన సందర్భంగా 13న మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ఆర్ జి ఆర్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరవుతారన్నారు. తిరుపతి జిల్లాలో పార్టీ పదవులు పొందిన నాయకులకు క్షేత్ర, మండల, నియోజకవర్గ జిల్లా స్థాయిలలో పార్టీ బలోపేతం గురించి మాట్లాడతారన్నారు. పార్టీని బలపరచాలని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యల మీద పోరాటం చేస్తుందన్నారు.

అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం సమన్వయకర్త తలపా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ పిసిసి అధ్యక్షురాలు షర్మిల జిల్లాల పర్యటన నిమిత్తం ఈనెల 13వ తేదీన శ్రీకాళహస్తిలో జరిగే కాంగ్రెస్ పార్టీ సమావేశానికి విచ్చేస్తున్నారు. తిరుపతి జిల్లాలో నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీ ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా రాష్ట్ర వ్యాప్తంగా షర్మిల పర్యటనలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట సమన్వయకర్త వెంకట చలపతి, జిల్లా ఉపాధ్యక్షులు శబరి రాజన్ రెడ్డి, మైనారిటీ ప్రధాన కార్యదర్శి కరిముల్లా జె.సురేంద్ర రెడ్డి, రాహుల్ రాయల్ ఏ నాగరాజు నవీన్ కుమార్, ఎంకే మణి, తిరుమల, ఆంటోనీ, షణ్ముగం జానకి రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అలియాబాద్ నూతన మున్సిపల్ వార్డు ల విభజన సక్రమంగా చెయ్యాలి

**అలియాబాద్ మున్సిపల్ కమిషనర్ కు గండికోట కుమార్ వినతి**



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) నూతనంగా ఏర్పడిన అలియాబాద్ మున్సిపాలిటీ వార్డుల విభజనను సక్రమంగా చేయాలని రాష్ట్ర వడ్డెర సంఘం వైస్ చైర్మన్ గండికోట కుమార్ అలియాబాద్ మున్సిపల్ కమిషనర్ కు అందజేసిన వినతిపత్రంలో కోరారు. అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని 9 వార్డ్ లో అలియాబాద్ వడ్డెర బస్తి, లక్ష్మీ నగర్, గ్లోబల్ సిటీ అదే విదంగా డివిఎన్ఆర్, హెచ్ బి ఎల్ ను 9 వ వార్డ్ గా విభజన చేశారని తెలిపారు. కానీ ఆ వార్డులో ఉన్న ఓటర్లు మొత్తం కూడా 19 వార్డ్ లో ఉన్నారు, విలేజ్ మ్యాప్ ప్రకారం సర్వే చేసి ఏ వార్డుకు సంబంధించిన వ్యక్తులను ఆ వార్డులో చేర్చాలని గండికోట కుమారు డిమాండ్ చేశారు. అలియాబాద్ వడ్డెర బస్తికి ఆనుకొని ఉన్న ఆనంద్ నగర్ కాలనీని అలియాబాద్ వార్డులో కలపాలని విజ్ఞప్తి చేశారు. ఎందుకంటే వడ్డెర బస్తి ఆనంద్ నగర్ కాలనీలు కలిసి ఉంటాయని వార్డుల విభజనలో భాగంగా ఆనంద్ నగర్ కాలేనీ, లాల్ గాడి మలక్ పేట్ 16 వార్డులో కలిపారని, అలా కాకుండా ఆనంద్ నగర్ కాలనీ, వడ్డెర బస్తి, డివిఎన్ఆర్ ఒక వార్డ్ గా చెయ్యాలని అలియాబాద్ నూతన మున్సిపల్ కమిషనర్ కు తెలంగాణ స్టేట్ వడ్డెర సంఘం వైస్ చైర్మన్ గండికోట కుమార్ కోరారు.

# కుళ్ళిపోయిన చికెన్ ను ఫస్టుఫుడ్ షాపులకు పంపిణి

# చి... చి... ఫస్టుఫుడ్

## చికెన్ ఫస్టుఫుడ్ సెటర్ల పై మున్సిపల్ అధికారుల దాడి

-ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో కల్తీ ఫుడ్
- కుళ్లిన, వాసనపట్టిన ఆహార పదార్థాల విక్రయాలు
- ఫ్రిడ్జ్ లలో రోజుల తరబడి మాంసం నిల్వలు
- కాలంచెల్లిన ఫుడ్ కలర్స్, సాస్ వినియోగం
-మళ్లీ.. మళ్లీ వేడి చేసిన నూనెల వాడకం
- కనీస ప్రమాణాలు పాటించని నిర్వాహకులు
-ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వ్యాపారులు
- పలు రకాల వ్యాధులు సంక్రమించే అవకాశం
- కమిషనర్ బట్టు నాగిరెడ్డి తనిఖీల్లో వెలుగులోకి విస్తుపోయే విషయాలు



"ఉరుకులు పరుగుల జీవితంలో ఇంట్లో తినకుండా హెూటల్ ఫుడ్ కు అలవాటు పడ్డారా..? జిగేల్ మనిపించే లైట్లతో వెలిగిపోయే అద్దాల భవనాల్లో లగ్జరీ సీట్లలో తాపీగా కూర్చొని నోరూరించే బిర్యాని, మాంసం ముక్కలను లొట్టలేసుకుంటూ తింటున్నారా.. అయితే తస్మాత్ జాగ్రత్త.... హెూటళ్లలో ఆహార భద్రత ప్రమాణాలు పాటించకుండా అనారోగ్యానికి దారితీసే నాణ్యతలేని ఆహారాన్ని అందిస్తున్నారనే విషయాన్ని గమనించాలి. ఫ్రిడ్జ్ లలో నిల్వ ఉంచిన మాంసం, కాలం చెల్లిన కలర్స్, సాస్లు, పలుమార్లు వేడి చేసిన నూనెలను వినియోగిస్తూ కుళ్లిపోయిన, బూజు పట్టిన, వాసన వచ్చే ఆహార పదార్థాలను వడ్డిస్తూ వినియోగదారుల జేబులకు చిల్లు పెడుతున్నారు. కల్తీ ఫుడ్తో పలు రకాల వ్యాధులు సంక్రమించే అవకాశాలు ఉన్నట్లు వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న హెూటల్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగం చోద్యం చూస్తుందని విమర్శలు వెల్లువెత్తడంతో మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని పలు చికెన్ సెంటర్లలో పురపాలక సంఘం కమిషనర్ బట్టు నాగిరెడ్డి తన సిబ్బందితో శుక్రవారం జరిపిన ఆకస్మిక తనిఖీల్లో విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయి. ఇది చూసిన స్థానికులు ఛీ..ఛీ.. ఇంత గలీజ్ తిండిని డబ్బులు పెట్టి మరీ కొనుక్కొని తింటున్నామా అంటూ అసహనం వ్యక్తం చేశారు. ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి పడేస్తున్న చికెన్ దుకాణల వ్యాపారులపై, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల నిర్వాహకులపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ఆహార ప్రియులు డిమాండ్ వ్యక్తం చేస్తున్నారు"

**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని పలు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో, హెూటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, దాబాలు, బేకరీలు, బిర్యాని మండిలు, ఫుడ్ కోర్టు విచ్చలవిడిగా వెలిశాయి. శుచి శుభ్రత లేకుండా, ఆహార భద్రత ప్రమాణాలు పాటించకుండా నిబంధనలకు విరుద్ధంగా యధేచ్ఛగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హెూటల్ దందాను కొనసాగిస్తున్నారు.

### కమిషనర్ బట్టు నాగిరెడ్డి ఆకస్మిక తనిఖీ

మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో వెలిసిన పలు చికెన్ సెంటర్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో శుక్రవారం మేడ్చల్ పురపాలక సంఘం కమిషనర్ బట్టు నాగిరెడ్డి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో దిమ్మతిరిగిపోయే విషయాలు బహిర్గతమయ్యాయి. మేడ్చల్ పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో గల సుగుణ చికెన్ సెంటర్, అక్బర్ చికెన్ సెంటర్లతో పాటు బస్టాండ్ రోడ్డులోని ఎస్.ఎఫ్.సీ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో





కుళ్లిన, బూజు పట్టిన చికెన్ తో నాసిరకం ఆహారాన్ని సిద్ధం చేస్తున్నారని నిర్ధారించి సదరు చికెన్ దుకాణాలను, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లను సీజ్ చేశారు.

### తనిఖీలలో బయటపడ్డ అపరిశుభ్రత

తనిఖీలల్లో కనీస శుభ్రత పాటించకుండా, రోజుల తరబడి ఫ్రిడ్జ్ స్టోర్ చేసిన కంపుకొట్టే మాంసాన్ని పలుమార్లు వేడి చేసిన నూనెలో ఎక్స్ పైరి అయిన రసాయనాలు, మసాలాలతో వేడివేడిగా వడ్డిస్తూ ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్నట్లు గుర్తించారు. ఆయా హెూటళ్ళలోని ఫ్రిడ్జ్ లలో నిల్వ ఉంచి పాడైపోయిన చికెన్ వంటకాలను వేడి వేడిగా కస్టమర్లకు వడ్డిస్తూ వందల్లో బిల్లు వేసి జేబులకు చిల్లు పెడుతున్నారు. బేకరీల్లో సైతం తనిఖీలు చేస్తే పఫ్స్ తయారు చేసే పిండిలో పురుగులు ఉంటాయని పలువురు ఆహార ప్రియులు తెలుపుతున్నారు. మండలంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు లేకపోవడం, పర్యవేక్షణ కరువవడంతో ఇష్టారీతిన హెూటల్ దందా చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేస్తున్నారు. కల్తీ ఆహారాన్ని విక్రయిస్తు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులకు జరిమానాలు విధించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటేనే ఆహార కల్తీని అరికట్టగల్గుతారని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరువ చూపాలని కోరుతున్నారు.

### కల్తీ ఫుడ్ తో ప్రమాదం..

మేడ్చల్ పట్టణంతో పాటు మండలంలోని హెూటల్లో ఆరోగ్యకరమైన, నాణ్యమైన ఆహారం దొరకని పరిస్థితి నెలకొందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఒకసారి వాడిన



నూనెలను మళ్లీ మళ్లీ వాడుతున్నారని, ప్రమాదకర రంగులు, ఇతర కెమికల్స్ ఉపయోగిస్తున్నారని, కుళ్లిపోయి, వాసన పట్టిన మాంసాన్ని, మంచూరియాను రసాయనాలతో కోటింగ్ వేసి, మసాలాలతో వేడివేడిగా వడ్డిస్తున్నట్లు తెలుస్తుంది. ఇలాంటి ఆహారం తీసుకోవడం వలన ప్రమాదకరమైన వ్యాధుల బారినపడే అవకాశాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. క్యాన్సర్, రక్తపోటుతో పాటు జీర్ణాశయం దెబ్బతిని అల్సర్ వచ్చే అవకాశాలున్నాయి. చర్మంపై దద్దులు, మచ్చలు ఏర్పడే అవకాశముంది. ఆహారంలో ఉపయోగించే రసాయనాలతో మెదడు, ఎముకలపై ప్రభావం చూపుతాయి. కడుపునొప్పి, కీళ్ల నొప్పులు, విరేచనాలతో పాటు మెదడు పనితీరుపైనా ప్రభావం చూపుతాయి. గుండె, మూత్రపిండాలు, కాలేయం పాడై ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. సాధ్యమైనంత వరకు బయట ఆహారం తినడాన్ని మానుకోవాలని సూచిస్తున్నారు.

### ఆహారం కల్తీ చేస్తే కఠిన చర్యలు : బట్టు నాగిరెడ్డి, మేడ్చల్ పురపాలక సంఘం కమిషనర్

ప్రజలు ఇష్టంగా తినే ఆహార పదార్థాలను కల్తీ చేసినా, నాసిరకంగా తయారు చేసి విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటాము. మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని పలు చికెన్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో శుక్రవారం తనిఖీలు చేపట్టాము. ఆహార భద్రత చట్టం ప్రకారం ఆహారాన్ని కల్తీ చేసి ప్రజల ఆరోగ్యానికి హాని కలిగిస్తే ఎంతటి వారినైనా క్షమించేది లేదు. మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో ఆహార నియమాలు పాటించని వారి వివరాలు 7032898999 అనే నంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వండి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాము

# హైడ్రా ఉప్పు నాలా సేఫు

## – నాలా పరివాహక ప్రజలకు ఊరట

- హైదరాబాదులో నాలా కబ్జాలను పూర్తిగా తొలగించాలని డిమాండ్
- నాలా ల కబ్జాతోనే రోడ్లపై వర్షపునీరు, లోకట్టు ప్రాంతాలు జలమయం
- గతంలో పలుకుబడి ఉపయోగించి నాలాలను కుదించిన వారిపై చర్యలు





**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** బేగంపేట ప్యాట్ని నాలా పరివాహక ప్రాంతంలో ఆక్రమణలపై హైడ్రా అధికారులు కొరడా ఝులిపించారు.నాలా పై ఉన్న అక్రమ నిర్మాణాలను గుర్తించిన హైదరాబాద్ విపత్తు నిర్వహణ ఆస్తుల రక్షణ సంస్థ అధికారులు నిన్న ఉదయం నుండి కూల్చివేతలు చేపట్టారు.బేగంపేట ప్యాట్ని నాలాను పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ కంటోన్మెంట్ సీఈవో మధుకర్ నాయక్ లు నాలాలు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకున్నారు.ప్యాట్ని నాలా విస్తీర్ణం కుదించుకుపోవడంతో వర్షం వస్తే భారీగా వరద నీరు కాలనీలోకి ఇళ్లల్లోకి ప్రవేశించడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ నేపద్యంలో స్థానికులు హైడ్రాను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా మొన్న క్షేత్రస్థాయిలో పరిశీలించిన హైదరాబాద్ కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు నిన్న ఉదయం నుండి నాలాల పై ఉన్న అక్రమ నిర్మాణాలను బుల్డోజర్ల సహాయంతో నేలమట్టం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో హైడ్రా అధికారులు నాలాను ఆక్రమించి నిర్మించిన రెండు భవనాలను నేలమట్టం చేయగా భవన యజమాని దీపక్ మాట్లాడుతూ నిన్న పరిశీలనకు వచ్చిన హైడ్రా అధికారులు ఎలాంటి నోటీసులు జారీ చేయకుండానే ఆకస్మాత్తుగా బుల్డోజర్లతో భవన నిర్మాణాలను కూల్చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే కూల్చివేతలు చేపట్టారని వాపోయారు.గత 38 సంవత్సరాలుగా న్యాయబద్ధంగానే బిల్డింగ్ కొనుగోలు చేసి అందులో ఉంటున్నట్లు ఆయన తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వానికి పన్నులు కడుతున్నామని అయినప్పటికీ ఇలాంటి చర్యలు చేపట్టడం అప్రజాస్వామికమని అన్నారు.బేగంపేట ప్యాట్ని నాలాను ఆనుకుని ఉన్న అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు నేలమట్టం చేసిన నేపథ్యంలో మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ బేగంపేట ప్యాట్నీ నాలను పరిశీలించారు. వర్షాకాలంలో ముంపు సమస్యను దృష్టిలో ఉంచుకొని హైడ్రా అధికారులు చేపట్టిన చర్యలను ఆయన స్వాగతించారు.ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడం హర్షణీయమని అన్నారు.కూల్చివేతల మూలంగా గత కొన్నేళ్లుగా వర్షాకాలంలో ముంపు ప్రాంతాలుగా ఉన్న నాలా పరివాహక ప్రాంతాలు,కాలనీల ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న ప్యాట్ని నాలా సమస్యను వర్షపు నీటి వల్ల ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించిన హైడ్రా కమిషన్ రంగనాథకు ఆయన సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఫిర్యాదు ఇచ్చిన 24 గంటల్లోపే స్పందించి సమస్యను పరిష్కరించడం హర్షించదగ్గ విషయమని అన్నారు.కూల్చివేతల మూలంగా 70 ఫీట్ల నాలా విస్తరణ జరిగితే ఇలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదా, మల్లికార్జున్, బిఎన్ శ్రీనివాస్, మూడో వార్డు భాజపా అధ్యక్షుడు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీడు భూములను సస్యశ్యామలం చేస్తాం



**వనపర్తి ( ప్రశ్న న్యూస్)** పాలమూరు- రంగారెడ్డి ని పూర్తి చేసి, బీడు భూములను సస్యశ్యామలం చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. దేవరకద్ర నియోజకవర్గం బహిరంగ సభలో అయన మాట్లాడారు. టిఆర్ఎస్ పాలనలో నీళ్లు రాలేదు, నిధులు ఆవిరి అయ్యాయి. గత పాలకులు దొంగల్లా అందిన కాడికి దోచుకున్నారు, దయ్యాల వికాట్టహసం చేస్తున్నారు.. వారికి ప్రజలపై ప్రేమ లేదని కుటుంబ సభ్యులే వాస్తవాలు వెల్లడిస్తున్నారు. ప్రపంచంతో పోటీపడేలా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతామని అన్నారు. దేవకద్రలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు అయన శంకుస్థాపనలు చేసారు.

## అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణ

- అమ్మాయిలను ముట్టుకుంటే కఠిన
- స్వీయ రక్షణ టీములుగా స్నేహ కమిటీలు
- స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హె చ్చరిక



**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్)** బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చే స్తామని స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క వెల్లడించారు. స్వీయ రక్షణ టీములుగా స్నేహ కమిటీ లు పనిచేస్తాయని తెలిపారు. రెండు రోజుల పాటు జరిగిన మేధోమథన సదస్సు ముగింపు సభలో గురువారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొని మాట్లాడారు. మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నో కొత్త ఆలోచనలకు ఈ సదస్సు ప్రాణం పోసిందన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సదస్సులు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మహిళా శిశు సంక్షేమం కో సం నిపుణులతో ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని తెలిపారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కల్పిస్తామని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మహిళా బా లికల భద్రత మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలను గుర్తించి అంగన్వాడీలను వారితో అనుసంధానం చేస్తామన్నారు.ఆకాశాన్ని చీల్చుకొని అమ్మాయిలు అంతరిక్షానికి వెళ్లినా భూమి మీద కొన్నిసార్లు ర క్షణ కరువు అవుతుందన్నారు. అందుకే అమ్మాయిల స్వీయ రక్షణ కోసం బాలికా రక్షక టీముల ను ఏర్పాటు చేస్తామన్నారు.అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణకు గురవుతారని, అమ్మాయిలను ముట్టుకుంటే కఠిన శిక్షలు ఉంటాయని హె చ్చరించారు. అమ్మాయిల పట్ల చెడుగా ప్రవర్తిస్తే ఇలాంటి శిక్షలు అనుభవించాల్సి వస్తుందో అబ్బాయిలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. మహిళల హక్కుల మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించి మహిళా భద్రత కోసం పటిష్టమైన విధానాలను రూపొందిస్తామన్నారు. చాలా చోట్ల ముళ్ళ పొదల్లో, చెత్తకుప్పల్లో అప్పుడే పుట్టిన బిడ్డలను వదిలేసి వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చీమలు, కుక్కలు, చెత్త, ముండ్ల మధ్య శిశువుల ప్రాణాలు పోతున్నాయని, దీన్ని నివారించేందుకు వీలున్న చోట ఊయలలను ఏర్పాటు చేస్తామన్నారు. పుట్టిన బిడ్డలను పారేయకుండా ఏర్పాటు చేసిన ఊ యలలో వదిలేస్తే వారి బాధ్యతను మేమే స్వీకరిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ ఏ ర్పాటై పదేళ్లైనా ఇప్పటికీ బాల్య వివాహ నిరోధక చట్ట రూల్స్ను అడాప్ట్ చేసుకోకపోవడం బాధాకరమని, త్వరలో రూల్స్ను అడాప్ట్ చేసుకుంటామని సీతక్క తెలిపారు.

## రైతులు ఆదాయాన్ని పెంచుకోవాలి

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**హుస్నాబాద్ ( ప్రశ్న న్యూస్)** మానవాళి కి కావలిసిన అన్ని పంటలు పండించాలి. మన తాతలు రెండు కిలోల యూరియా వాడితే మనం 150 కిలోల యూరియా వాడుతున్నాం. మన పంటలు ఇతర దేశాలు కోనాలి అంటే వారు టెస్ట్ చేసినప్పుడు అది పనికి వచ్చేలా ఉండాలి. ప్రకృతి సిద్ధంగా సేంద్రీయ ఎరువులతో పంటలు పండించాలి అప్పుడే మన ధాన్యానికి ఎక్కువ డిమాండ్ ఉంటుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.వ్యవసాయ యూనివర్సిటీ వీసీ కు ,ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు, అనుభవం ఉన్న రైతుల ద్వారా మీరు నేర్చుకోండి. మన భూమికి ఏ పంట అవసరం.. ఏ పంట వేస్తే ఆదాయం అధికంగా వస్తుంది అని చూసిన తర్వాత పంటలు వేయాలి. మనం ఇతర రాష్ట్రాల నుండి కూరగాయలు తెచ్చుకునే పరిస్థితి వచ్చింది. మనం ఇతర రాష్ట్రాలు ఇతర దేశాలకు కూరగాయలు పంపించే స్థాయికి రావాలి. తెలంగాణ రైతులను కాపాడుకుంటూనే సంతోషంగా ఉంటారని 35 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేశాం. ఈ సంవత్సరం రైతు భరోసా రైతులు పంటలు వేయకముందే మీ ఖాతాలో డబ్బులు జమ అవుతాయి. రైతాంగానికి కావాల్సిన ఎన్ని కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతుంది. హుస్నాబాద్ లో గోదాములు ఏర్పాటు చేస్తాం హుస్నాబాద్ కు దగ్గరలోనే ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఉంది. వచ్చే నెలలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తామని అన్నారు.ఆయిల్ ఫామ్ ద్వారా మూడవ సంవత్సరం నుండే ఆదాయం వస్తుంది అంతర పంటలు ద్వారా ఆదాయం వస్తుంది హార్టికల్చర్ నుండి కూడా పైసలు వస్తున్నాయి. కేంద్రం పూర్తిస్థాయిలో ఎరువులు సప్లై రావడం లేదు ఎరువులు యూరియా ముందే బఫర్ స్టాక్ పెట్టుకున్నాం విత్తనాలు కొరత లేదు. నష్టం వస్తున్న ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సన్ ఫ్లవర్, జొన్నలు, మక్కలు, పెసలు కూడా కొనుగోలు చేశాం. దీనిపై కూడా రాజకీయాలు మాట్లాడడం మంచిది కాదని అన్నారు.
ప్రభుత్వం, ప్రతిపక్షాలు రాజకీయాలకు అతీతంగా రైతులను ఆత్మీయంగా దగ్గర పెట్టుకోవాలి. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఆయిల్ ఫామ్ మీద మీరు ప్రకటించిన మద్దతు ధరకు రైతుల దగ్గర నుండి ధాన్యం కొనాలని కేంద్రం కొనాలని డిమాండ్ చేస్తున్నాం. పాడి పరిశ్రమ, ఆవులు, గేదెలు, చేపలు వ్యవసాయ అనుబంధ రంగాల పెంచాలి. మునగ ద్వారా మంచి ఆదాయం వస్తుంది. హుస్నాబాద్ రాబోయే రోజుల్లో పచ్చని పాడి పంటలతో సశ్యశ్యామలంగా ఉండాలని అన్నారు.రైతు మహోత్సవం లో మూడు రోజుల పాటు అన్ని అంశాల పై అవగాహన కల్పించాలి.రైతులు మీ సమస్యలు చెప్పాలి మీ అనుభవాలు కూడా చెప్పాలి.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588